# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ గురువారం, 30 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 172 పేజీలు 08 వెల : 6/-




## మార్చి 31లోగా
# రైతు భరోసా జమ

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని విశ్వసించే ప్రభుత్వం తమదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. మార్చి 31లోగా రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో 35% అంటే రూ.72 వేల కోట్ల నిధులను వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు కేటాయించామన్నారు. భూమికి, విత్తనానికి ఉన్న సంబంధం కాంగ్రెస్ పార్టీకి, రైతులకు ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విధ్వంసానికి గురైన వ్యవసాయ రంగాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు ఏడాదిలోనే రైతు సంక్షేమానికి రూ.54,280 కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. సహకార విద్యుత్తు సరఫరా సంఘం లిమిటెడ్(సెస్) నిధుల వసూళ్లు, వినియోగంపై అధికారులతో మంత్రి తుమ్మల సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రైతులకు విద్యుత్తు సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయిల్ ఫాం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయిల్ ఫాం సాగులో దేశంలో తెలంగాణను తొలి స్థానంలో నిలపాలని ఆదేశించారు.

## సమగ్ర కులగణనపై
# సమగ్ర సర్వే సక్సెస్

- రెండ్రోజుల్లో ముసాయిదా నివేదిక
- ఫిబ్రవరి 2న క్యాబినెట్ సబ్ కమిటీకి అందజేత
- ఆదర్శంగా నిలిచిన తెలంగాణ అధికారులు, ఉద్యోగులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

సమగ్ర కులగణనపై రాష్ట్రంలో ఇటీవల చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే దేశ వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమగ్ర కుల గణనపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేపై ప్రశంసలు అందుతున్నాయని చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించిన అధికారులు, ఉద్యోగులను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కులగణన ప్రక్రియ సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బలహీన వర్గాల ందరి అభ్యున్నతికి ఉపయోగ పడుతుందని సీఎం చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ కుల గణన సర్వేను చేపట్టి చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పారు. ప్రభుత్వ ం ఏర్పాటు చేసిన బీసీ డెడికేటేడ్ కమిషన్‌కు ఈ గణాంకాలు ఉపయోగపడుతాయన్నారు. సర్వే డేటా ఎంట్రీ పూర్తయిందనీ, ఒకట్రెండు రోజుల్లో ముసాయిదా నివేదికను సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దాదాపు 96 శాతానికిపైగా కుటుంబాల వివరాల డేటా ఎంట్రీని పూర్తి చేసినట్టు తెలిపారు. కొన్ని చోట్ల కుటుంబా లు సర్వేకు నిరాకరించటం, కొన్ని ఇండ్లకు తాళాలు ఉండటం, కొన్ని కుటుంబాలు అందుబాటులో లేకపోవటం తదితర కారణాలతో కొన్ని కుటుంబాలు సర్వేలో పాలుపంచుకోలేదని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. ఫిబ్రవరి 2వ తేదీలోగా క్యాబినెట్ సబ్ కమిటీకి తుది నివేదికను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నవంబర్ 6న రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే 2024) మొదలైంది. అన్ని జిల్లాల్లో డిసెంబర్ మొదటి వారంలో సర్వే పూర్తయింది. ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఇంటింటి సర్వే మహా

మిగతా 8లో..

## నానమ్మ కళ్లలో ఆనందం చూడాలనే



6లో..

## వైభవంగా దేవేంద్ర స్వామి జాతర



6లో..

# రాష్ట్ర కోటాలోని నివాస ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం

### నివాస ఆధారిత మెడికల్ కోటా సరికాదు
### ఆర్టికల్-14ని ఉల్లంఘించటమే : రద్దుచేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం

న్యూఢిల్లీ: నివాస–ఆధారిత మెడికల్ కోటాను రద్దు చేస్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పునిచ్చింది. వైద్యవిద్యలో రాష్ట్ర కోటా కింద పీజీ సీట్ల కేటాయింపులో అనుసరిస్తున్న ఈ పద్ధతి రాజ్యాంగ విరుద్ధమని స్పష్టంచేసింది. ఈ మేరకు ముగ్గురు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువర్చింది. "మనకు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు ఉన్నది. దేశంలోని ఏ విద్యాసంస్థలోనైనా చదువుకునే హక్కును రాజ్యాంగం కల్పించింది. మనమందరం భారత భూభాగంలో నివసిస్తున్నాం. ఇందులో ఏ ప్రావిన్స్, ఏ రాష్ట్ర నివాసం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. ఉద్యోగం, వ్యాపారం చేసుకోవడానికి దేశంలో ఎక్కడైనా ఉండే హక్కు ఉన్నది. అలాగే చదువుకునే హక్కు కూడా. నిర్దిష్ట రాష్ట్రంలో నివసించేవారి విషయంలో రిజర్వేషన్ల గురించి ఆలోచించవచ్చు.

మిగతా 8లో..






# కుంభమేళాలో తొక్కిసలాట

- 30 మంది మృతి..90 మందికిపైగా గాయాలు
- అమావాస్య సందర్భంగా కోట్లాదిగా భక్తుల రాక
- వైఫల్యంపై ప్రతిపక్షాల ఆగ్రహం

**ప్రయాగ్‌రాజ్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న కుంభమేళాలో బుధవారం తొక్కిసలాట జరిగింది. మౌనీ అమావాస్య సందర్భంగా భక్తులు కోట్లాదిగా తరలివచ్చి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తుండగా తోపులాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 30 మంది మృతి చెందారు. 60 మందికిపైగా గాయాలయ్యాయి. దీంతో మౌనీ అమావాస్య రోజున సంప్రదాయబద్ధంగా నిర్వహించే 'అమృత స్నాన్' కార్యక్రమాన్ని అఖారాలు రద్దు చేశారు. కుంభమేళాలో తొక్కిసలాట చోటుచేసుకొని ప్రాణనష్టం జరగడంపై ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నానని, సహాయక చర్యలపై ఆరా తీస్తున్నానని చెప్పారు. కుంభమేళాలో జరిగిన విషాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా పలు రాష్ట్రాల నేతలు విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. కాగా ఘటన జరిగి చాలా సమయం గడిచినప్పటికీ అటు కేంద్రం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వం కానీ మృతుల సంఖ్యపై పెదవి విప్పలేదు. పరిస్థితి అదుపులోనే ఉన్నదని, కొందరు భక్తులకు తీవ్ర గాయాలయ్యా యని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. అమృత స్నానాల కోసం ఎనిమిది నుంచి పది కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ వచ్చారని అంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారిని కోరారు. బుధవారం తెల్లవారుజామున 1–2 గంటల మధ్య ఈ ఘటన జరిగిందని చెప్పారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత, వీఐపీ సంస్కృతి కారణంగానే తొక్కిసలాట జరిగిందని ప్రతిపక్షాలు విమర్శించాయి. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి,

మిగతా 8లో..

# ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

### తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానానికి
### ఫిబ్రవరి 3న నోటిఫికేషన్, 27న పోలింగ్, మార్చి 3న లెక్కింపు
### కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల
### నేటి నుంచి ఎన్నికలు జరిగే జిల్లాల్లో అమల్లోకి ఎన్నికల కోడ్

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

తెలుగు రాష్ట్రాల్లో శాసనసమండలి ద్వైవార్షిక ఎన్నికలకు నగారా మోగింది. తెలంగాణ రాష్ట్రంలోని మూడు, ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ ప్రకటించింది. తెలంగాణలో ఉమ్మ డి మెదక్ –, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గంతో పాటు ఉపాధ్యాయ నియోజకవర్గానికి, వరంగల్ , ఖమ్మం,– నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నిక జరుగనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ, తూర్పు గోదావరి పట్టభద్రుల, కృష్ణా, గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గంతో పాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉపాధ్యాయ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు షెడ్యూల్‌ను జారీ చేసింది. ఈ ఎన్నికలకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి పది వరకు నామినేషన్ల దాఖలుకు




గడువు ఉండగా, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు 13 వరకు గడువు ఉంటుందని ఎన్నికల సంఘం పేర్కొంది. ఫిబ్రవరి 27న ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అనంతరం మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు పేర్కొంది. ఎన్నిక ప్రక్రియను మార్చి 8 వరకు పూర్తి చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

మిగతా 8లో..

TIMES OF VARTHA (29-01-2025)MADK_times of varha main (13-2).qxd 1/30/2025 6:08 AM Page 2



## జ్యోతిబాపూలే, ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / వర్ని

నిజామాబాద్ జిల్లాలోని పాత వర్ని గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలు, జ్యోతిబాపూలే గురుకులాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సందర్శించారు. అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలు పరిశీలించారు.స్టోర్ రూమ్,కిచెన్‌లను తనిఖీ చేసి బియ్యం, కూరగాయలు,ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు.నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయల సరఫరా విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని నిర్వాహకులను ఆరా తీశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న బోధన తీరును కలెక్టర్ పరిశీలించారు. ఐదవ తరగతి విద్యార్థినులతో ఆంగ్లం సబ్జెక్టులోని పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఏకాగ్రతతో చదువుకుని ఉన్నత స్థానాలలో రాణించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదు పాయాలను సద్వినియోగం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు.కాగా, న్నత పాఠశాలలో తరగతి గదుల కొరత ఉందని ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తేగా, అదనపు తరగతి గదులను మంజూరు చేస్తామని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# గాంధీ గంజ్ ను ప్రైవేటు వ్యాపారస్తులకు కేటాయించవద్దు

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ గంజ్ ను ప్రైవేటు వ్యాపారస్తులకు కేటాయించవద్దని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వై.ఓమయ్య మాట్లాడుతూ నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని గాంధీ గంజ్ కూరగాయల మార్కెట్లో గతంలో హెూల్సేల్, రిటైల్ పద్ధతిలో రైతుల దగ్గర కూరగాయలు కొని ప్రజలకు సరసమైన ధరలకు అందించటానికి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయడం గత ప్రభుత్వాలు కూరగాయలు విక్రయించే వర్తకులకు మార్కెట్ ద్వారా లైసెన్స్‌లు కేటాయించి వర్తకాలు జరగపటానికి అనుమతించారు.

కానీ గత ప్రభుత్వం హెూల్సేల్ వారికి లైసెన్స్ ఇస్తూ,రిటైల్ వార్తకులకు అద్దెలు వసూలు చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. 2021 నుంచి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్,మార్కెట్ యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శికి గత పాలకవర్గానికి ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా అద్దెపై నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేసి వీరు వర్తకాలు నిర్వహిస్తున్న షెడ్డులను బంగారు వర్తకులకు గతంలో కేటాయించారన్నారు. వ్యవ సాయ మార్కెట్ యార్డ్ అంటే రైతులకు రైతులు పండించిన పంటలను విక్రయించే విక్రయదారులకు మాత్రమే ప్రస్తుత పాలకవర్గం దానికి భిన్నంగా బంగారు వర్తకులకు వ్యవసాయానికి సంబంధం లేని వ్యాపారస్తులకు కొమ్ముకాస్తూ కాసులకు కక్కుర్తి పడి బయట వ్యక్తులకు కట్టబెట్టే కుట్రలు చేస్తున్నారని,వాటిని ఉపసంహరించు కోవాలని కోరారు.రైతు కుటుంబం నుంచి వచ్చిన చైర్మన్ పాలకవర్గం మార్కెట్ యార్డు నిబంధనావలి ప్రకారం రైతులు, రైతు ఉత్పత్తుల అమ్మే కార్మికులకు మాత్రమే మార్కెట్ యార్డ్ ఉపయోగపడే విధంగా నిర్ణయాలు చేయాలని,రాష్ట్రంలోని ఇతర మార్కెట్ల వలె రిటైల్ వార్తకులకు అద్దెను నిర్ణయించి అమలు చేయాలని అద్దెలు చెల్లించడానికి కార్మికుల సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ రిటైల్ వార్తకుల సంఘం అధ్యక్షులు బొమ్మ లింగం,కార్యదర్శి ప్రసాద్,నాయకులు చింతల సత్య, సాయిలు, సలీం, దేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా నూర్జహాన్ ఎన్నిక



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా నిజామాబాద్ జిల్లా నాయకురాలు నూర్జహాన్ ఎన్నికయ్యారు. సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభలు ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగాయి.ఈ మహాసభల్లో భాగంగా 28వ తేదీన నూతన రాష్ట్ర కమిటీని రాష్ట్ర మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభల్లో నిజామాబాద్ జిల్లా నుంచి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కార్మిక సంఘం నాయకురాలు నూర్జహాన్ ను రాష్ట్ర కమిటీ ఆహ్వానితురాలుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ మహాసభ నిర్ణయాలలో భాగంగా జిల్లాలో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, పోరాటంతో పాటు సామాజిక ఉద్యమాలను,కార్మిక వర్గ సమస్యల పైన పోరాటాలను సరళీకరణ విధానాల వలన ప్రజల పైన పడుతున్న భారాలకు వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలను ఉదృతం చేస్తామని, తద్వారా జిల్లాలో మా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. మహాసభల్లో జిల్లా నుంచి హాజరైన ప్రతినిధులు జిల్లా సమస్యలను చర్చించటం జరిగిందని, అదేవిధంగా తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీకి ఎన్నుకున్న ప్రతినిధులకు రాష్ట్ర నాయకత్వానికి తెలిపారు.కాలంలో తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శక్తి వంచన లేకుండా బాధ్యతగా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# నిజామాబాద్ జిల్లాకు ఎన్పీడీసీఎల్ కంపెనీలో మూడవ స్థానం





నిజామాబాద్ ఎస్సీ రాపల్లి రవీందర్ కు సర్టిఫికెట్, జ్ఞాపిక బహుకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఉత్తమ సేవలకు జిల్లాలకు సీఎండి ఎన్పీడీసీఎల్ వరంగల్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రకటించారు. దాంట్లో భాగంగా నిజామాబాద్ జిల్లాకు కంపెనీలో మూడవ స్థానం, గత సంవత్సరానికి నిజామాబాద్ జిల్లాకు కంపెనీలో మూడవ స్థానం లభించింది. ఈ సందర్భంగా జిల్లా సమీక్షా సమావేశంలో బూస అశోక్ చీఫ్ ఇంజనీర్ వరంగల్ ఆపరేషన్ 1 నిజామాబాద్ జిల్లా ఎస్సీ రాపల్లి రవీందర్ కు సర్టిఫికెట్, మెమెంటోను బహుకరించారు. జిల్లాలో డీఈలు, ఏడీలు, ఏఈలు ఉత్తమ సేవలు కనపర్చినందుకు అభినందించారు. ఇకముందు నిజామాబాద్ జిల్లా మొదటి స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. వేసవిలో నాణ్యమైన విద్యుత్తు ప్రజలకు అందించడమే లక్ష్యం సీఈ బుస అశోక్ వేసవి కాలానికి ముందస్తుగా జాగ్రత్తల్లో సమీక్ష సమావేశం అశోక్, చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ జిల్లా నోడల్ అధికారి వరంగల్ ఎస్ సి డీ ఈ లు, ఏ డి ఈ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు జిల్లాలో 6 పవర్ ట్రాన్స్ఫార్మర్స్ 6 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేశారు.13.1 కోట్లతో 33 కెవి ఇంటర్ లింకింగ్ లైన్స్ 41 టి మంజూరు చేశారు. వాటి పనులు జరుగుతున్నాయని, అలాగే 6.47 కోట్లతో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్ స్థాయి పెంచడం, అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిజామాబాద్ పట్టణంలో, బోధన్ పట్టణంలో, ఆర్మూర్ పట్టణంలో అధిక లోడు ఉన్న ట్రాన్స్ఫార్మర్లకు అదనంగా ట్రాన్స్ఫార్మర్లు బిగించడం, ట్రాన్స్ఫార్మర్లు స్థాయి కూడా పెంచడం జరిగిందన్నారు. ఐదు కోట్లతో కొత్తగా విసిబిలు ఏర్పాటు చేయడానికి పళ్ళు జరుగుతున్నాయని, వేసవిలో విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం జరగకుండా నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు ప్రజలకు అందజేయడానికి సంసిద్ధత చేయడానికి ఈ సమీక్ష సమావేశం నిర్వహించామన్నారు. పనులు జరుగుతున్న వాటిని వేగవంతం చేసి ఫిబ్రవరి లోపు పనులను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. బే ఎక్స్టెన్షన్స్, కొత్త విసిబిలు ఏర్పాటు చేయడం, లెవెన్ కె.వి ఫీడర్స్ బై ఫర్కేషన్ చేయడం వాటిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో నిజామాబాద్ జిల్లా ఎస్ సి రాపల్లి రవీందర్, ట్రాన్స్కో ఎస్ సి సూర్య నరసింహారావు, డిఇలు ఏ. రమేష్, పివి రాజేశ్వరరావు, జాడే ఉత్తమ్, ఎండి ముక్తార్, వెంకటరమణ, పి. వి. రావు, జిల్లాలోని ఏడీఈ లు పాల్గొన్నారు.

## గణనీయమైన మార్పులు కనిపించేలా అంకితభావంతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





విద్య, వైద్య రంగాల పనితీరులో గణనీయమైన మార్పు కనిపించేలా అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. బుధవారం ఆయన వర్ని మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను, పాత వర్ని లో ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలతో పాటు, మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీ.హెచ్.సీ లోని లేబొరేటరీ రూమ్, ఇన్ పేషంట్ వార్డ్, హెల్ప్ డెస్క్, వ్యాక్సినేషన్ రూమ్ తదితర వాటిని పరిశీలించారు. డ్రగ్ స్టోర్ రూమ్ లోని మందుల నాణ్యత, వాటి కాలపరిమితిని చెక్ చేశారు. ప్రతిరోజూ ఎంతమంది రోగులు సందర్శిస్తారు, ఎంతమంది ఇన్ పేషంట్లుగా చేరుతున్నారు, సరిపడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారా..? అన్ని రకాల మందులు ఆసుపత్రిలోనే ఉచితంగా అందిస్తున్నారా తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జ్వరం వంటి వ్యాధులతో చికిత్స కోసం వచ్చే వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, మలేరియా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రతి ఒక్కరు సమయ పాలన పాటిస్తూ, మెరుగైన సేవలు అందించాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## ఘనంగా ఆలయ ఆవిర్భావ దినోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం ఆల యంలో ఆలయ అర్చకులు లఘు రుద్రాభిషేకం, రుద్ర స్వాహ కారం, హారతి మంత్ర పుష్పం పూజలు నిర్వహించారు. తెల్లవా రు జామునుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారికి అభిషేకాలు ,ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం హారతి అనంతరం ఆలయానికి తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యుజిసి ముసాయిదాను ఉపసంహరించుకోవాలి

### పి.డి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్

### పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాదు సిటీ

ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా, రాజ్యాంగ హక్కులను కాలరాసే విధంగా కొత్తగా తయారు చేసిన యూజీసీ ముసాయిదాను ఉపసంహరించుకోవాలని పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలో పి.డి.ఎస్. యూ ఆద్వర్యంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశ్వవిద్యా లయాలను కార్పొరేటీకరణ కాషాయీకరణ చేయడానికి నూతనంగా యూజీసీలో కొత్తగా నిబంధనలను తీసుకువచ్చారని, రాష్ట్రల పరిధిలో ఉన్న యూనివర్సిటీలలో కేంద్రం పెత్తనం చెల్లించడానికి కుట్రలు పన్నుతోందని,పారిశ్రామికవేత్తలను, తమ భావజాలానికి అనుకూలంగా ఉండే వారిని వీసీలుగా నియమించడానికి సవరణలు చేస్తున్నారని, వైస్ ఛాన్సలర్ల నియామకాల విద్యాపరమైన అర్హతలను సడలిస్తున్నారని,ఎద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం యూజిసిలో తమ అనుకూల విధానాలను విద్యలో ప్రవేశపెడుతున్నారని, యూనివర్సిటీల పీహెచ్డీ ప్రవేశాలలో సెట్, నెట్ లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారని, యూజిసి ముసాయిదాలో యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను తొలగించే కుట్ర కూడా ఉందని అన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న యూనివర్సిటీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు చెల్లించాలని డిమాండ్ చేశారు. నూతనంగా తీసుకువచ్చిన యూజీసీ నిబంధనలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రిన్స్, దేవిక, అక్షయ్, బిందు, తిరుపతి, మధు, రాజేందర్, బిమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాసుల బాలరాజు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

హైదరాబాద్ లోని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆయన నివాసంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. .ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్ పటేల్ పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ విజేతలు శ్రీకాంత్, భాను తేజ గౌడ్

### రన్నర్ అప్ గా గంగ దాస్, దశరథ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



స్వర్గీయ మల్లెపూల నరేంద్ర స్మారకార్థం నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ టోర్నీలో పి. శ్రీకాంత్, భానుతేజ గౌడ్ ల జోడి విజయం సాధించింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టు మల్లెపూల నరేంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. నిజామాబాద్ జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ పోటీలలో సుమారు 8 జోడీలు ఇందులో తలపడ్డాయి. ఈ మ్యాచ్ లు నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ లో నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి టోర్నమెంట్ చైర్మన్ డాకం సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అయితే ఇందులో పాల్గొన్న పది ఎనిమిది జోడీలలో నుంచి పి. శ్రీకాంత్, భానుతేజ గౌడ్ తో పాటు మరోవైపు నుంచి చింతల గంగాదాసు, ఉంగరాల దశరథ్ ఫైనల్ కు చేరుకున్నారు. ఈ తుది పోరు ఆధ్యాంతం ఉత్కంఠంగా కొనసాగింది. హెూరా హెూరీగా సాగిన ఈ పోరులో శ్రీకాంత్, భాను తేజ గౌడ్ ల జోడి 21 పాయింట్లు సాధించగా గంగ దాస్, దశరథ్ ల జోడి 18 పాయింట్లు సాధించడంతో స్వల్ప తేడాతో శ్రీకాంత్, భాను తేజ గౌడ్ ల జోడి విజయం సాధించి మల్లెపూల నరేంద్ర మెమోరియల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ ట్రోఫీని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర టోర్నమెంట్ చైర్మన్ డి. సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రతి సంవత్సరం స్వర్గీయ మల్లెపూల నరేంద్ర మెమోరియల్ క్రీడలను విజయవంతం చేయాలని, అందుకు క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆయన ఆకాంక్షించారు. టోర్నమెంట్ కన్వీనర్ మల్లెపూల నరసయ్య పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైర శేఖర్, కోశాధికారి సందీప్, రవి చరణ్ రెడ్డి, వాగ్మారే సుభాష్, పాకాల నర్సింలు, ధనుంజయ్, రాజేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
30-01-2025


# సాగునీటి ప్రాజెక్టులపై రేపు తెలంగాణ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం

**"నీళ్లు-నిజాలు" పేరిట జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొననున్న ఎమ్మెల్సీ కవిత**

**సమావేశానికి హాజరుకానున్న మేధావులు, తెలంగాణ ఉద్యమకారులు, సాగునీటి నిపుణులు, విశ్రాంత ఇంజనీర్లు**


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను పటాపంచలు చేయడానికి ఈనెల 31వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఉదయం 11 గంటల నుంచి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి సంస్థ ప్రకటించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేయనున్నారు. మేధావులు, తెలంగాణ ఉద్యమకారులు, సాగునీటి నిపుణులు, విశ్రాంత ఇంజనీర్లు రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే కాకుండా గతంలో కేసీఆర్ నిర్మించిన కీలక ప్రాజెక్టులపై దుష్ప్రచారం చేస్తున్నదని, ప్రభుత్వానికి గట్టి సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని తెలంగాణ జాగృతి అభిప్రాయపడింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా తిప్పికొడతామని స్పష్టం చేసింది. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేసింది.



ఈ అన్ని అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి, ఆ మేరకు తీర్మానాలను ఆమోదిస్తామని తెలియ జేసింది. కేసీఆర్ ప్రారంభించారనే అక్కసుతో ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలను సస్యశ్యామలం చేసే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పనులను కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా నిలిపివేసింది. సీతారామ ఎత్తి పోతలను ప్రచార ఆర్భాటం కోసం అధికారికంగా ప్రారంభించి ఆ తర్వాత ఆ ప్రాజెక్టు పనులను నిలిపివేసింది. ఈ ప్రాజెక్టు కింద ఆయకట్టుకు నీళ్లిచ్చే పనుల టెండర్ల వి ఈ ప్రభుత్వానికి క్లారిటీ లేదని కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు ఎత్తిపోతల్లోని పెండింగ్ పనులను చేపట్టడం లేదని, ఓవరాల్ గా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇరిగేషన్ ప్రాజెక్టుల సమర్థ వినియోగం మీదనే స్పష్టత లేదని, కృష్ణా, గోదావరి నదులపై చేపట్టిన ప్రాజెక్టులతో పాటు కృష్ణాలో న్యాయమైన నీటి వాటాల సాధన కోసం కొత్త ట్రిబ్యునల్ సాధించిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనని, దానిపై కాంగ్రెస్ పనిగట్టుకొని అసత్య ప్రచారం చేస్తోందని, ఈ అన్ని అంశాలను ప్రజలకు తేటతెల్లం చేసేలా రౌండ్ టేబుల సమావేశంలో సమగ్రంగా చర్చించాలని నిర్ణయించింది.

# అదృశ్యమైన మహిళ.. చెరువులో మృతదేహం లభ్యం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

అదృశ్యమైందనుకున్న ఓమహిళ బుధవారం చెరువులో శవమై తేలిన ఘటన రెంజల్ మండలం బోర్గాం గ్రామంలో చోటు చేసుకొంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బోర్గాం గ్రామానికి చెందిన షిరడి స్వరూప అలియాస్ స్వప్న (36)అనే మహిళ మంగళవారం రాత్రి నుంచి కనబడకుండా పోయింది.ఈక్రమంలో కుటుంబీకులు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. అయితే బుధవారం గ్రామ శివారులోని చెరువులో ఓ మహిళ శవం తేలి ఉండడాన్ని చూసిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు.దీంతో ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు శవాన్ని బయటకు తీసి పరిశీలించగా సదరు మహిళ షిరడి స్వరూపగా గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు. కేసునమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి స్వగ్రామం ఇందల్వాయి కాగా చెందిన పోతన్నతో 15 సంవత్సరాల క్రితం వివాహమైంది.వీరికి ముగ్గురు సంతానం ఉన్నారు. స్వరూప మృతికి భర్త పోతన్న కారణమని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.కేసు దర్యాప్తులో ఉందని ఎస్సై తెలిపారు.

# మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో వ్యక్తికి దేహశుద్ధి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



చుట్టపు చూపుగా వచ్చి కాలనీలో కాలనీవాసుల ఇళ్ళ ముందు నిమ్మకాయలు పెడుతూ మంత్రాలూ చేస్తున్నాడని కాలనీ వాసులు ఓవ్యక్తిని బందించి దేహశుద్ధి చేసిన ఘటన రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకొంది. వివరాలిలా ఉన్నాయి. మెదక్ జిల్లా రామాయంపేటకు చెందిన కొవ్వూరి ఆనంద్ అనే వ్యక్తి రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలోని తమ మామ ఇంటికి చుట్టపు చూపుగా వచ్చాడు.గత నాలుగు రోజులుగా సాటాపూర్లోనే ఉంటున్నాడు.ఈక్రమంలో బుధవారం ఉదయం కాలనీలోని కొందరి ఇండ్ల ముందు నిమ్మకాయలు,ఉల్లిగడ్డలు ఉండడంతో కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు.సదరు వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేస్తూ మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో ఆనంద్ ను గ్రామంలోని ఓ చెట్టుకు కట్టేసి చితక బాదారు.ఈఘటనలో ఆనంద్కు తీవ్రగాయాల య్యాయి. సమాచారం అందుకొన్న రెంజల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని నిందితుణ్ణి ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై వివరాలు సేకరిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పోచారంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో నరేందర్అనే వ్యక్తి కొద్ది నెలల క్రితం అనారోగ్యానికి గురవగా ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకున్నారు , గ్రామస్తుల సూచన మేరకు బోధన్ ఎమ్మెల్యే చొరవతో కుటుంబీకులు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య ఖర్చుల నిమిత్తం నిధులు మంజూర య్యాయి.ఈమేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన నిధుల చెక్కును బాధితకుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి, సొసైటీడైరెక్టర్ నీరడి రవికుమార్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఏదో విధంగా లబ్ధి పొందిందని పేర్కొన్నారు.సంవత్సర కాలంలో గ్రామంలో అనేక మందికి సీఎం రిలీఫ్ నిధులు మంజూరు అయ్యాయని అన్నారు.ఈ కార్యక్రమంలో చిట్టిబాబు,గోవింద్రెడ్డి,సుంకరి సుదర్శన్,కట్టలక్ష్మయ్య, కోల విజయ్,రాజ్ కుమార్, బెజ్జంకి కొమురయ్య,కట్ట సాయిలు,వాయు,బెజ్జంకి పోశెట్టి,దండంకుమార్, బజన్నోళ్ళ నవీన్,బజన్నోళ్ల అనిల్,విశాల్, పోచారం గ్రామకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్స్వాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు నాలుగు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ధర్నా నిర్వహించారు. అసలే చాలీచాలని జీతాలతో జీవితాలను గడుపుతుంటే నెలల తరబడి వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలల జీతాలు చెల్లించే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని కార్మికులు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్మికులు బి రేణుక, సంతోష్ గౌడ్,, జైల్ సింగ్, సురేఖ, గంగారాం, సుశీల, శంకర్, కాశీరాం తదితరులు పాల్గొన్నారు

# చిరుత జాడకోసం అన్వేషిస్తున్న ఫారెస్ట్ అధికారులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ శివారులో మంగళవారం రాత్రి ఎస్బిఐ బ్యాంకు ఉద్యోగికి ఓ చిరుత వెంటబడిన విషయం విధితమే. ఈక్రమంలో బుధవారం అటవీ శాఖ అధికా రులు చిరుత పులి జాడ కోసం ఠాణాకలాన్ అడవుల్లో అన్వేషణ ప్రారంభించారు. ఆప్రాంతం అటవీ ప్రాంతంకావడంతో కనబడిన జంతువు చిరుతపులి ఉండిఉం టుందని అటవీ అధికారు లు నిర్ధారించారు. ట్రాప్ కెమెరాల ద్వారా సెర్చింగ్ చేయిస్తామన్నారు.పదిరోజుల పాటు ప్రత్యేక బృందాల ద్వారా గాలింపు చర్యలు చేపడుతామని, రైతులు, కార్మికులను పంట చేలకు, అటవీ మార్గాల్లోకి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.చిరుత పులి నుంచి కాపాడుకొనేందుకు గుంపులుగా వెళ్లాలన్నారు. అయితే చిరుత సూర్యోదయం సమయంలో, అలాగే సాయంత్రం



సమయంలోనే బయట సంచరిస్తుందని ఆయా సమయాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్



ప్రతాప్, బీట్ ఆఫీసర్ ప్రవీణ్ లు పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈనెల 30వ తేదీ నాటికి 420 రోజులైన సందర్భంగా ప్రజలకిచ్చిన 420 ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా మండల, నియోజక వర్గ, జిల్లా స్థాయిలో గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు ఇచ్చి ఎన్నికల హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాలలో అన్ని వర్గాల ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అన్ని స్థాయిల పార్టీ నాయకులు, ప్రస్తుత, మాజీ ప్రజాప్రతి నిధులు పెద్ద ఎత్తున పాల్గొనాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# త్రివేణి సంగమానికి పుణ్యస్నానాలకు పోటెత్తిన భక్తులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





మౌని అమావాస్య (చోల్లంగి అమావాస్య ) పురస్కరించుకుని బుధవారం కందకుర్తి త్రివేణి సంఘ మంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు.సుమారు 70వేల మంది భక్తులు త్రివేణి సంఘమంలో స్నానాలు ఆచరించినట్లు స్థానిక అధికారులు, పూజరులు పేర్కొన్నారు. తెలంగాణా నుండే కాకుండా మహారాష్ట్ర నుంచి వచ్చిన భక్తులు తెల్లవారుజాము నుంచే త్రివేణి సంఘమం నదిలో పుణ్య స్నానాలు చేశారు.అనంతరం శివాలయంలో శివుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. భక్తుల రద్దీ పెరగడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది.రోడ్లపై వాహనాలు బారులు తీరాయి. త్రివేణి సంఘమానికి వేల మందికి పైగా వచ్చి పుణ్యస్నానాలు ఆచరించి ఉంటారని ఉదయం నది వద్ద రద్దీ కొనసాగిందని అధికారులు, శివాలయం పూజరులు పేర్కొన్నారు.

# స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా బాల బాలికల జట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు నిజామాబాద్ జిల్లా బాల బాలికల జట్టు ఎంపికైనట్లు ఎస్జిఎఫ్ సెక్రటరీ నాగమణి తెలిపారు. ఈనెల 29 నుంచి 31 వరకు ఒలంపియా స్కూల్ తూప్రాన్ మెదక్ జిల్లాలో జరుగుతున్న 68వ స్కూల్ గేమ్స్ రాష్ట్ర అండర్ 14 సాఫ్ట్ బాల్ పోటీలలో జిల్లా బాల బాలికల జట్లు పాల్గొంటాయి అన్నారు. ఈ జట్లకు కోచ్ మేనేజర్లుగా మర్కంటి సుజాత, చిప్ప నవీన్, బి. సంతోష్, కె. సంజీవ్ వ్యవహరిస్తున్నారు.అలాగే టోర్నమెంట్ రాష్ట్ర పరిశీలకులుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ వ్యవహరిస్తున్నారు.

# త్రివేణి సంఘమంలో పుణ్య స్నానాలు ఆచరించిన ఎమ్మెల్యే ధన్ పాల్ పరివారం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉత్తర ప్రదేశ్ ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళకు నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ కుటుంబ సమేతంగా వెళ్లారు. మౌని అమావాస్య రోజున ప్రయాగ్ రాజ్ లోని గంగ, యమున, సరస్వతి నదుల పవిత్ర కలయిక అయిన త్రివేణి సంఘామంలోని కుటుంబ సమేతంగా పవిత్ర స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ మహాకుంభమేళా అన్నిటికంటే అతి పవిత్రమైనదని, అతి పెద్ద సాధు, సన్యాసుల కలయిక ఈ మహా కుంభమేళా అన్నారు. ప్రయాగ్ రాజ్ త్రివేణి సంఘామంలో స్నానం ఆచరించడం వల్ల పాపాలు తొలగిపోయి పుణ్యం, మోక్షం లభిస్తుందని భక్తులందరి నమ్మకం అన్నారు. ఈ కుంభమేళాకు దేశ నలుమూలల నుంచి కాకుండా విదేశాల నుంచి కూడా భక్తులు కోట్ల సంఖ్యలో రావడం ప్రపంచ వ్యాప్తంగా మన సనాతన హిందూ ధర్మాన్ని ప్రతిబింభించేల ఉందన్నారు. సామాన్య భక్తులకు సైతం ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి తెలంగాణ భక్తులందరి తరపున ధన్యవాదాలు తెలిపారు.

# ఫార్మర్స్ అడ్వైసరీ కమిటీకి కొప్పుల

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

**డిస్ట్రిక్ట్ ఫార్మర్స్ అడ్వైసరీ కమిటీ కి లచ్చగూడెం గ్రామానికి చెందిన కొప్పుల గోవిందరావుఎన్నిక. ఆయన ఎన్నిక పట్ల కాంగ్రెస్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.**



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
30-01-2025


# జర్నలిస్టుల వెల్ఫేర్ కమిటీకి సహాయ సహకారాలు అందిస్తా

**జర్నలిస్టు మల్లెపూల నరేందర్ అందరికీ ఆదర్శనీయుడు**

**మల్లెపూల నరేంద్ర మెమోరియల్ ముగింపు కార్యక్రమంలో**

**నుడా చైర్మన్ కేశ వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా ఉందని, వారిని కష్ట కాలంలో ఆదుకునేందుకు ఏర్పాటు చేసిన వెల్ఫేర్ కమిటీకి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, జర్నలిస్టు స్వర్గీయ మల్లెపూల నరేంద్ర కుమార్ నిబద్ధతతో పనిచేసి అందరి ఆదరాభిమానాలు పొంది నేటితరం జర్నలిస్టులకు ఆదర్శంగా నిల్చారని నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ కేశ వేణు అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టు మల్లెపూలు నరేంద్ర కుమార్ 34 వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేశ వేణు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి స్నేహశీలి 1991 జనవరి 29న ముదక్ పల్లి వద్ద పోలీస్ నక్సలైట్ల ఎదురుకాల్పులలో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. చిన్న వయసులోనే వృత్తి పట్ల ఎంతో నిబద్ధత కలిగి ఉండి వార్తలను రాసేవారని అన్నారు. ఆయన గ్రామీణ ప్రాంత విలేఖరిగా పని చేస్తూ ఆ ప్రాంతాలలో ప్రభుత్వం స్పందించే రీతిలో ప్రజల సమస్యలను కండ్లకు కట్టినట్లు కథనాలు రాసేవారని అన్నారు.
ఒక వ్యక్తి మృతి చెందితే ఆయన పేరిట ఐదు సంవత్సరాలు వరకు మాత్రమే కార్యక్రమాలు నిర్వహించి మర్చిపోతారు కానీ జర్నలిస్టు నరేంద్రను 34 సంవత్సరాలుగా స్మరించుకుంటూ ఆయన పేరిట స్మారక క్రీడా పోటీలు నిర్వహించడం బహుశా ఎక్కడ లేదని అన్నారు. జర్నలిస్టులు పూర్తి అంకితభావంతో పనిచేస్తున్న వారి కుటుంబ పోషణకు సరిపడే ఆదాయం రాకపోవడం శోచనీయమన్నారు.

అనతికాలంలోనే మృతి చెందడం తీరనిలోటు.. భక్తవత్సలం

మరో అతిథి బాపూజీ వచనాలయం కమిటీ చైర్మన్ భక్తవత్సలం మాట్లాడుతూ జర్నలిజంలో మంచి గుర్తింపు పొందిన జర్నలిస్టుగా నరేందర్ గుర్తింపు పొంది అనతి కాలంలోనే మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. అందరితో మంచి స్నేహం కలిగి ఉన్న నరేందర్ కవిగా రచనలు కూడా చేశారని గుర్తు చేశారు. బాపూజీ వచనాలయంలో కమిటీలో ఐదుగురికి చోటు కల్పిస్తామని, ప్రెస్ క్లబ్ నుంచి పేర్లు అందజేయాలని కోరారు.

మూడు దశాబ్దాలుగా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం... రామకృష్ణ

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతడుపుల రామకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టు నరేంద్రను గుర్తుంచుకొని 34 సంవత్సరాలుగా పోటీలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ప్రతి సంవత్సరం జర్నలిస్టులకు క్రీడా పోటీలు నిర్వహిస్తూ తమలో ఐక్యత బావాన్ని కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర సోదరులను అభినందించారు. ఇందులో భాగంగా ప్రజాగళం పత్రిక సీఈవో కొక్కు లూక్ రవి కుమార్ ప్రతి సంవత్సరం ఈ క్రీడా పోటీలకు సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చారు.

విజేతలకు బహుమతుల ప్రధానం.

జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర 34 వర్ధంతి పురస్కరించుకొని జర్నలిస్టులకు ఏర్పాటుచేసిన షటిల్ బ్యాట్మెంటన్, క్యారం పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథులు బహుమతులను ప్రధానం చేశారు. క్యారం పోటీలలో గెలుపొందిన సంజీవరెడ్డి, సదానంద్ లకు ప్రథమ బహుమతి, డాన్స్ రాజు, శ్రీకాంత్ లకు ద్వితీయ బహుమతులను ప్రధాన చేశారు. అదేవిధంగా షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో శ్రీకాంత్, భాను తేజ లకు ప్రథమ బహుమతి, గంగా దాస్, దశరథులకు ద్వితీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బైరా శేఖర్, స్పోర్ట్స్ కమిటీ వ్యవస్థాపక సభ్యుడు సాంబయ్య, కన్వీనర్ మల్లెపూల నరసయ్య, టీయు డబ్ల్యూజే 143 యూనియన్ అధ్యక్షుడు రజినికాంత్, ఉపాధ్యక్షుడు బాలు కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చింతల గంగాదాస్, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి సుభాష్ వాగ్మారే, సీనియర్ పాత్రికేయులు పాకాల నరసింహులు, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై ప్రచారోద్యమం.. దళిత సమస్యల పరిష్కారానికి ఎన్డిసిసి

- జాతీయ సదస్సులో నిర్ణయం
- రాజ్యాంగంపై ఇంటింటా ఊరూరా ప్రచారం
- ఐ డి జె ఎన్ రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల సంజీవ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి




దేశంలోని దళిత సమస్యల పరిష్కారం కోసం నేషనల్ దళిత కో ఆర్డినేషన్ కమిటీ ( ఎన్డిసిసి) ని ఏర్పాటు చేసినట్లు, అలాగే ఇంటింటా ఊరూరా రాజ్యాంగంపై ప్రచారం చేయనున్నట్లు ఇంటర్నేషనల్ దళిత జర్నలిస్టు నెట్ వర్క్ (ఐడిజెఎన్) తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల సంజీవ్ అన్నారు. భారత రాజ్యాంగం వజ్రోత్సవం సందర్భంగా హైదరాబాదులోని సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సిడిఎస్ భవనంలో "రాజ్యాంగం అమలు - సామాజికార్థిక ప్రగతి సమస్యలు" అను అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. 2025 సంవత్సరం పొడవున రాజ్యాంగంపై దేశవ్యాప్తంగా ప్రచారాలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీం కోర్టు మాజీ న్యాయూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ సుఖ్ దేవ్ థోరాట్ లు కీలకోపన్యాసం చేశారు. ఈ సదస్సులో వివిధ అంశాలపై చర్చించారు. హర్యానా రాష్ట్ర అడిషనల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్. రాజశేఖర్ ఉంద్రు, సీనియర్ ఎడిటర్ డాక్టర్. రామచంద్ర మూర్తి, పియూసిసి జర్రాయి నాయకులు భన్వర్ మేఘవర్షి, ఝూరండ్ హై కోర్టు అడ్వకేట్ రజినీ సోరేన్, హైదరాబాద్ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ తన్వీర్ ఫజల్, తెలంగాణా ఉన్నత విద్య మండలి మాజీ ప్రొఫెసర్ లింబాద్రి, పౌర హక్కుల నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ లు పాల్గొని సదస్సు లో వివిధ అంశాలపై ప్రసంగించారు. ఆ సదస్సు నిర్ణయాలను, చర్చించిన అంశాలపై జనవరి 28వ తేదీన ఈ సదస్సుకి విచ్చేసిన వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ప్రత్యేక సమావేశం జరిపి కొన్ని నిర్ణయాలు తీసుకొనున్నారు. దళితలు దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం జరగనున్న కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు నేషనల్ దళిత్ కోఆర్డినెషన్ కమిటీ (ఎన్డిసిసి) ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా దళిత ఉద్యమానికి కార్యచరణ, ఇతర సామాజిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఇంగ్లీష్ హిందీ ఇతర ప్రాంతీయ భాషల హిందీలో ఒక మీడియాను "డెమొక్రాట్" పేరుతో ప్రచురించాలని నిర్ణయించారు. అదేవిధంగా ఉద్యమాలకు అండదండగా ఉండడానికి ఒక టీం ను ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో భారత రాజ్యాంగం ప్రచారోద్యమంతో పాటు ప్రైవేట్ రిజర్వేషన్లు,అన్ని రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సక్రమ వినియోగం, రెసిడెన్షియల్ పాఠశాలల కళాశాలల ఏర్పాటు, వ్యవసాయ కూలీలకు అవసరమైన పనులు, ప్రత్యేకించి వ్యవసాయ భూములకు కేటాయింపు. నిరుద్యోగ దళిత యువకులకు నైపుణ్యాలను అదించి శిక్షణ కార్యక్రమాలు కోసం దేశవ్యాప్తంగా ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు.

**దళిత్ కోఆర్డినేషన్ కమిటీ (ఎన్డిసిసి)**

మల్లెపల్లి లక్ష్మయ్య (సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ హైదారాబాద్), కొరివి వినయ్ కుమార్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ), బన్వర్ మేఘ వన్షి (రాజస్థాన్), సుఖదేవ్ విశ్వ ప్రేమి (హిమాచల్ ప్రదేశ్), జబర్సింగ్ ( ఉత్తరాఖండ్ ), దిల్ రాజ్ సిగ్ (పంజాబ్), అంబు జాక్సన్ ( కేరళ), అరుణ్ కోడే ( ఉత్తర ప్రదేశ్), విమ్ లా విశ్వ ప్రేమీ ( హిమాచల్ ప్రదేశ్), శంకర్ ( తెలంగాణా), కెప్టెన్ దినేష్ చంద్ర లతో కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఐడిజెఎన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎడ్ల సంజీవ్ తెలిపారు.

# ఎస్ఆర్ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ మండల కేంద్రం లోని ఎస్ఆర్ఎన్కె డిగ్రీ కళాశాల ఎస్ఎఫ్ఐ కమిటీ నూతన కమిటీ ఎన్నిక .ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎస్. అజయ్ కుమార్ జిల్లా కార్యదర్శి అయన మాట్లాడుతూ విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఈ రాష్ట్ర ప్రభుత్వ తీరు మార్చుకోవాలి ఇప్పటివరకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ రాకపోవడం సిగ్గుచేటు కనీసం డిగ్రీ పూర్తి అయిన తర్వాత సర్టిఫికెట్లు తీసుకపోదామంటే ఇవ్వని పరిస్థితి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇప్పటికీ కొనసాగుతుంది డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం సిగ్గుచేటు అందుకే ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు మన విద్యార్థి సంఘం దీ ఉండాలి అని అన్నారు, అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది . అందులో కళాశాల అధ్యక్షులుగా షైక్ అశ్వక్, కళాశాల కార్యదర్శి వినయ్ కుమార్ వారు మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల కోసం నిరంతర పోరాటం చేస్తాము, విద్యార్థి సమస్యల పై చదువు సమస్యల పై ఉద్యమం చేస్తామని మాట్లాడారు నూతన కమిటీ సభ్యులు ఉదయ్ కుమార్ ఉపాధ్యక్షులు, రాము ఉపాధ్యక్షులు, రాకేష్ రెడ్డి సహాయ కార్యదర్శి, ఇమ్రాన్ సహాయ కార్యదర్శి, శైఫ్, శివ చరణ్, సైఫ్, వంశీ, తదితరులు, పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇవ్వాలి

**గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇవ్వాలని బోనకల్లో జరిగిన తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆర్ఎంపీడబ్ల్యూఏ టీఎస్ సర్వసభ్య సమావేశం లో ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు ప్రధాన కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణలో ఇటీవల కాలంలో గ్రామీణ వైద్యులపై దాడులు చేస్తున్నారని ఈ దాడులను తక్షణమే నిలిపివేయాలని గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇస్తానని చెప్పి మేనిఫెస్టోలో పెట్టి మరిచిపోయారు తక్షణమే ఆర్ఎంపి వైద్యులకు శిక్షణ ఇచ్చి ప్రభుత్వం గుర్తింపునిచ్చి గ్రామాల్లో గ్రామీణ వైద్యుల్ని వాడుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వందల సంవత్సరాల నుంచి గ్రామీణ వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తున్నటువంటి గ్రామీణ వైద్యుల మీద దాడులు నిర్వహించటం అత్యంత హేయమైన చర్య అన్నారు.. ఈ రాష్ట్రంలో 50వేల కుటుంబాలు ఈ వృత్తిపై ఈ వృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారని వారు అన్నారు వీరికి శిక్షణ ఇచ్చినట్లయితే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందజేస్తారని అదేవిధంగా ప్రభుత్వానికి తోడ్పాటున అందిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి రామారావు హసన్, గోపి, మాధవరెడ్డి, రహీం ,ఖాసిం, అవుకు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికార కోరిక లేని ఉద్యమాలన్నీ బానిస ఉద్యమాలే

**బహుజన్ సమాజ్ పార్టీ మధిర నియోజకవర్గం ఇంచార్జి దారేల్లి రమేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఏ ఉద్యమమైన నిర్మాణం లక్ష్యం లేకుండా విజయవంతం కాదు.మొరిగే కుక్కలు కాకుండా గర్జించే సింహం ల దెబ్బతీసే విధంగా బాధిత కులాలు సన్నద్ధం కావాలి . కుల వ్యవస్థ చేత పీడించబడుతున్న తెలుగు రాష్ట్రాలలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలు మరియు మత మైనారిటీలు దెబ్బకు దెబ్బ తీసే విధంగా రాజకీయంగా ఎదగాలి కానీ అనవసరంగా హడావిడి చేసి సపక్షం ప్రయోజనాల కోసం సపక్ష వైరుధ్యాలతో నిర్మాణాత్మకంగా ఫలితాలు సాధించలేరు . ఎన్నికల సమయంలో అగ్రకులలకు ఓటేసి అనంతరం వారు మమ్మల్ని మోసం చేశారు. వారు మా పైన దాడులు చేస్తున్నారు .వారు మమ్మల్ని అత్యాచారం చేస్తున్నారు అని బాధపడడంలో అర్థం లేదు. తమ సొంత కాళ్లపై నిలబడే తమ ఓట్ల తామే వేసుకుని తామే రాజ్యాధికారంలోకొస్తే తప్ప ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల బతుకులు మారవు కుల వ్యవస్థ ద్వారా పీడించబడుతున్న ప్రతి కులం ఏకమై రాజకీయ చైతన్యం కావలసిన అవసరం ఉంది కలిసి ఉమ్మడి పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. అంతేగాని దాడులు జరిగినప్పుడు నిరసనలు ధర్నాలతో ఏమి జరగదు హత్యలు జరిగినప్పుడు నిరసన కార్యక్రమల వల్ల ఏమొస్తుంది. అసలు అత్యలే జరగకుండా చేయడమే ముఖ్యం కదా ఎస్సీ, ఎస్టీ ,బీసీలు, మైనారిటీలు రాజ్యాధికారం కోసం ఆలోచించకుండా ఎన్ని పోరాటాలు చేసిన వృధానే కాబట్టి రాజ్యాధికార కోరిక లేని ఉద్యమాలన్నీ బానిస ఉద్యమాలే కుల ఉద్యమాల వల్ల వ్యక్తులు అభివృద్ధి కావచ్చు కానీ వ్యవస్థ అభివృద్ధి కాదు,కుల ఉద్యమాల వల్ల ఎంపీ ఎమ్మెల్యేలు మరియు రాజ్యసభ సీట్లు రావచ్చు లేదంటే అగ్రకుల పార్టీల సిఫారసుతో పురస్కారాలు రావచ్చు, కానీ అదే అగ్రకుల పార్టీల సిఫారసు తో కానీ కులాల అభివృద్ధి కాలేదు. కాబట్టి రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు పనిచేయాలి . అది బిఎస్పీ ద్వారానే సాధ్యం అని అన్నారు.

# అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

**పలు సమస్యలపై అఖిలపక్ష ఆధ్వర్యంలో రైల్వే డిఆర్ఎంకు వినతి పత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



నూతనంగా నిర్మించిన మూడవ రైల్వే లైన్ తనిఖీ నిమిత్తం బుధవారం బోనకల్ రైల్వే స్టేషన్ కు విచ్చేసిన రైల్వే డిఆర్ఎం భర్తేష్ కుమార్ జెన్ కు అఖిలపక్ష నాయకులు స్థానికులతో కలిసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగినది. 117 వ గేట్ వద్ద రాకపోకలు జరగకుండా పూర్తిగా మూసివేయడం వలన గేట్ కు ఉత్తరం వైపు ఉన్న వారికి ఇబ్బందులు పడుతున్నారని,వెంటనే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, దూర ప్రాంతాలకు వెళ్లాలంటే శాతవాహన, ఇంటర్ సిటీ,పద్మావతి లాంటి ఎక్స్ప్రెస్ లు నిలుపుదల చేయాలని, రిజర్వేషన్లు కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావినూతల మాజీ సర్పంచ్ ఎస్.కె వజీర్, టిడిపి నాయకులు రావుట్ల సత్యనారాయణ, మైనేని రవికుమార్, సిపిఎం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, కిలారి సురేష్ తెల్లాకుల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వరరావు,సైదా నాయక్, బిపి నాయక్, బిజెపి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్ , ఓబీసీ జిల్లా కార్యదర్శి జంపాల రవి,వ్యాపారస్తులు పల్లబోతుల గోపి,రంగా జనార్దన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నియామకం పట్ల కెవిపిఎస్ నాయకులు హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




సంగారెడ్డి పట్టణంలో గత నాలుగు రోజులుగా కొనసాగిన సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభ అత్యంత జయప్రదంగా ముగిశాయి. చివరి రోజైన మంగళవారం కార్యదర్శి, నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికతో మహాసభల ప్రక్రియ దిగ్విజయంగా ముగిసింది.సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా జాన్వెస్లీ ఎన్నికవడం పట్ల కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్,కెవిపిఎస్ మండలం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేష్ మాట్లాడుతూ జాన్ వెస్లీ,గతంలో డీవైఎఫ్ఐ,కులవివక్ష వ్యతిరేక పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారని తెలిపారు.జాన్ వెస్లీ దళితవర్గం నుంచి మొట్టమొదటిసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికవ్వడం పట్ల కెవిపిఎస్ తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మూడు పర్యాయాలు జరిగిన రాష్ట్ర మహాసభల్లో కార్యదర్శిగా ఎన్నికై సిపిఎం ఉద్యమాన్ని బలోపేతం చేసిన రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంగారెడ్డిలో జరిగిన మహాసభల్లో రిలీవ్ అయ్యారనీ వయసు ఆరోగ్య రీత్యా రాష్ట్ర కమిటీ బాధ్యత నుంచి ఆయన రిలీవ్ ఐనా తమ్మినేని వీరభద్రంకి ధన్యవాదాలు తెలియజేస్తూ, కేవలం పదవులకే రిలీవ్ అయ్యారని పోరాటాల్లో ఆయన ఎప్పుడు ముందుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఏసుపోగు బాబు, ఉప్పర శీను,బంక శ్రీను తదితరులు ఉన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త -సదాశివనగర్



సదాశివనగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో బుధవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. వాహనదారుల వద్ద సరైన పత్రాలు ఉన్నవా, లేవని వారి యొక్క వాహనాల పైన జరిమానాలు పరిశీలించారు. వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సరైన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు

# బాన్సువాడ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా డి. శ్రీనివాస్ రెడ్డి

**(లోకల్ బాడీ) అదనపు కలెక్టర్ బాధ్యతల స్వీకరణ..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా డి శ్రీనివాస్ రెడ్డి లోకల్ బాడీ అదినపు కలెక్టర్ బాధ్యతలను బుధవారం సేకరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఇక అధికారులకు సమావేశమయ్యారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు .ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి, ఇతర సిబ్బంది ,పాల్గొన్నారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
30-01-2025


## మహిళల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యం

**వసతి గృహాల వద్ద సిసి కెమెరాలు, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు తప్పనిసరి**

**మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఐపీఎస్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



బాలికల, మహిళల రక్షణ, భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత, లక్ష్యమని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, ఐపీఎస్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు బుధవారం మంచిర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ మహిళా కళాశాలల ప్రిన్సిపాల్ లు, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేటు బాలికల, మహిళ వసతి గృహాలకు సంబంధించిన బాధ్యులు, వార్డెన్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాస్టల్లో తీసుకోవలసిన భద్రత పరమైన చర్యల గురించి, సీసీ కెమెరాలు ప్రాముఖ్యత గురించి, సెక్యూరిటీ గార్డు ఏర్పాటు గురించి వివరంగా చర్చించి, తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వసతి గృహాల యాజమాన్యం తమ హాస్టల్లో తప్పనిసరిగా సిసి కెమెరాలు 30 రోజుల నిడివి సామర్థ్యం కలిగినవి, రిసెప్షన్, కారిడార్ నలువైపుల పరిసరాలు క్షుణ్ణంగా కనిపించే విధంగా బిగించుకోవాలని సూచించారు. హాస్టల్ పరిసరాలు వెలుతురు కలిగి ఉండాలని, హాస్టల్లో పనిచేస్తున్న సిబ్బంది పూర్తి సమాచారం కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా బాలికల ప్రవర్తన, వారి కదలికలను గమనిస్తూ, వారితో ప్రేమగా, మనస్సు విప్పి మాట్లాడి, వారి మానసిక ప్రవర్తనను గమనించి, వారికి ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఏదైనా ఇబ్బందికరమైన ప్రమాదకరమైన పరిస్థితులు ఉన్న అదే విధంగా వసతి గృహాల ప్రాంతంలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన, ఇబ్బందులు గురిచేస్తున్నారనే సమాచారం ఉన్న వెంటనే పోలీసుల దృష్టికి తీసుకువస్తే, తగిన చర్యలు చేపడతామని, పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ సిఐ ఎస్ ప్రమోద్ రావు, షీ టీం ఇంచార్జ్ హైమ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి జుక్కల్ నియోజకవర్గం ఇంచార్జ్‌ల నియామకం



టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం



పిట్లం మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన బీసీ రాజ్యాధికార సమితి కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ ప్రెసిడెంట్ కుమ్మరి యాదగిరి ఆధ్వర్యంలో బీసీ రాజ్యాధికార సమితి ఇంచార్జ్ లను నియమించారు. బీసీ రాజ్యాధికార సమితి జుక్కల్ నియోజకవర్గం ఇంచార్జ్ గా మేకల శ్రీనివాస్ యాదవ్, పిట్లం మండల ఇంచార్జ్ గా ఎర్ర రమేష్ లను నీ మంచిచారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఇన్చార్జిలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవి బాధ్యతలు ఇచ్చిన జిల్లా ఇంచార్జ్ అధ్యక్షుడు కుమ్మరి యాదగిరికి కృతజ్ఞతలు తెలిపారు.

## తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా ప్రభుత్వం నియమ నిబంధనలు సవరించాలని సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు, చింతకాని మండల ఇన్చార్జి కోలైట్ నాగేశ్వరావు డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపుమేరకు చింతకాని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వనైనది. ఈ సందర్భంగా కోలేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12, 00,000 ఆర్థిక సహకారం అందిస్తామని ప్రకటించింది కానీ ప్రభుత్వం పెట్టిన నిబంధన వలన నిజమైన లబ్ధిదారులైన వ్యవసాయ కూలీలకు అన్యాయం జరుగుతుంది. లబ్ధిదారుల ఎంపిక 2024 2025 ఉపాధి హామీ పథకములో 20 రోజులు పని చేసిన వారిని అర్హులుగా గుర్తించినారు. దీనివల్ల ఉపాధి హామీలో సరైన కూలీ రానందున భూమిలేని వ్యవసాయ కూలీలు రైతులు పనికి వెళ్ళటం వలన ఉపాధి హామీలో వారు నమోదు కాకపోవటం వలన వారికి తీవ్రమైన అన్యాయం జరుగుతుంది అందువలన ఆధార్ కార్డు ప్రాతిపదికన భూమిలేని వ్యవసాయ కూలీలను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లభించే విధంగా నిబంధనలను సవరించాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వనందున ఈ పది సంవత్సరాల్లో వివాహం జరిగి వేరు బడిన కుటుంబాలు కూడా ఒకే రేషన్ కార్డులో ఉమ్మడి కుటుంబంగా ఉండటం వలన ప్రభుత్వ పథకాలు పెళ్లయి వేరుపడిన వారికి వర్తించటం లేదు అందువలన వారికి అందువలన వారికి అన్యాయం జరుగుతుంది. గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమగ్ర సర్వే చేసి అర్హులైన వేరుపడిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా నిధులను కౌలు రైతులకు వర్తించే విధంగా కౌలు రైతులకు గుర్తించాలని, నిజమైన వ్యవసాయదారులకు రైతు భరోసా ఇవ్వాలని ఇవాళ మండలంలో పంటలు పండించేది మెజార్టీ కౌలు రైతులే వారికి రైతు భరోసా లేకపోవడం వల్ల రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి కౌలు రైతులు అప్పుల్లో కూరుకుపోతున్నారు వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నిజమేనా వ్యవసాయదారులైన కౌలు రైతులకు రైతు భరోసా అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ ఇళ్లలో రాజకీయాలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని కోరినారు . వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు చింతకాని మండల ఇన్చార్జి కో లేటి నాగేశ్వరరావు తో పాటు నాయకులు నారపోగు నాగయ్య, మొండితోక నాగరాజు ,తిరదేశి నాగేశ్వరరావు, బైరు నాగ సురేష్ ,పనితి జయరాజు, ఆడెపు కోటేశ్వరరావు ,ఎం ప్రభాకర్ ,ఎం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రభుస్వామి జాతర

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్





సదాశివనగర్ మండలంలోని దగ్గి గ్రామంలోని గుట్టపై వెలిసిన ప్రభు స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. స్వామివారికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతి సంవత్సరం మాఘమా అమావాస్య రోజున ప్రభుస్వామి జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సౌకర్యాలను ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జాతరలో దుకాణ సముదాయాలు వెలిశాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ నాయకులు.

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం చేసిన చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు. మధిర రైతు వేదిక నందు సహాయ వ్యవసాయ సంచాలకులు మిట్టపల్లి సతీష్ అధ్యక్షతన మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ డైరెక్టర్ లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆత్మ కమిటీ డిస్టిక్ ఫార్మర్స్ అడ్వైసరీగా డైరెక్టర్లుగా కొప్పుల గోవిందరావు,తూము కోటేశ్వరావు,కూరపాటి తిరిష,తోటకూరి ప్రగతి, సట్టు వెంకటేశ్వర్లు, ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక , విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్కకి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని కి కృతజ్ఞతలు తెలిపారు.

## భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు : కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హెచ్చరించారు.బుధవారం బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం పాత వర్ని జ్యోతిబా పూలే బాలికల పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. వంట సామాగ్రి నిల్వచేసే గదులను, భోజనం వండే విధానాన్ని పరిశీలించారు. తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులు వినియోగించాలని సూచించారు .అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సౌకర్యా లను ఆరా తీశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సాయిలు, ఎంపీడీవో వెంకటేష్, ఎంఈఓ సాయిలు, పాల్గొన్నారు.

## గురుకుల స్టూడెంట్ పై కోతి దాడి..

**విద్యార్థుల సమస్యలను తెలుసుకోవాలంటే ఉన్నత అధికారుల అనుమతి కావాలట..**

**ఇది నాచుపల్లి మినీ గురుకుల పాఠశాల హెచ్ఎం ఆర్డర్..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం నాచుపల్లి గ్రామంలోని మినీ గురుకుల వసతి గృహంలో ఓ స్టూడెంట్ పైకోతి దాడి చేసింది. దీంతో వసతి గృహాంలో అందుబాటులో ఉండే ఎఎన్ఎంతో ఆ విద్యార్థినికి వైద్య సేవలు అందించాల్సి ఉండగా విద్యార్థిని తల్లికి ఫోన్ చేసి చికిత్స చేయించడానికి రావాలని సూచించారు. ఈ విషయమై వసతి గృహం హెచ్ఎం ప్రియదర్శిని ప్రశ్నించగా కొద్దిగా చేతికి గాయం చేసిందని, చికిత్స అందిందని, తమ వసతి గృహంలోకి ఎవరికీ అనుమతి లేదన్నారు. మీరు వసతి గృహాన్ని చూడాలంటే గురుకుల ఆర్సి ఫర్మిషన్ తీసుకోవాలన్నారు. మీరు వెళ్లిపోవాలని లేదంటే ఎమ్మెల్యే పీఏకు చెబుతాననంటూ బెదిరించడం కొసమెరుపు. దీంతో ఆ హెచ్ఎం తీరుపై పలువురు తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేశారు. గతంలో సైతం సబ్ కలెక్టర్ ఈ వసతి గృహాన్ని పరిశీలించి సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. ఈ వసతి గృహాన్ని పర్యవేక్షించడానికి వెళ్తే హెచ్ఎం నిరాకరిస్తుందని, బెదిరింపులకు పాల్పడుతుందని, వసతి గృహంలోహాొసమస్యలు లేకపోతే పరిశీలిస్తే సమస్య ఏంటని..? విద్యార్థి సంఘాల ప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు వసతి గృహన్ని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని స్టూడెంట్స్ ఫెరెంట్స్ కోరుతున్నారు.

## ఎస్‌జిటి ఉపాధ్యాయ సంఘం సభత్వ నమోదు ప్రారంభించిన అయ్యాల సంతోష్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్స్యువాడ పట్టణంలో గల సిపిఎస్ పాఠశాలలో బుధవారం ఎస్జిటి ఉపాధ్యాయ సంఘం సభ్యత్వంను కామారెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షులుఅయ్యాల సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ జిటిఉపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ.. ఎస్జిటి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం కృషిచేస్తుందని పేర్కొన్నారు.అదేవిధంగా ఎస్ జి టిఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ యందు ఎస్ జి టి లకు ఓటు హక్కు కల్పించాలని,స్కూల్ అసిస్టెంట్ లకు ఎస్ జి టి లకు మధ్య పిఆర్సి వేతన వ్యత్యాసంలో తేడాను తగ్గించాలి.ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాన్స్యువాడ మండల అధ్యక్షులు పవార్ హీరాలాల్, ప్రధాన కార్యదర్శి పోతుగంటి వార్ హన్మాండ్లు, ఉపాధ్యక్షుడు రాథోడ్ సంజయ్, పండరి, కోశాధికారి శ్రీనివాస్ నాయక్, కార్యదర్శి నాగరాజు, విటల్ యాదవ్, శ్రీకాంత్, అనిల్, సభావత్ లక్ష్మణ్, పండరి, రాగిణి, తదితరులున్నారు.



## ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




ప్రేమ విఫలమై జీవితంపై విరక్తితో ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ కే మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం, సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన చింతల వివేక్ (21) ప్రస్తుతం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల రడగంబాల బస్తీలోని తన అమ్మమ్మ ఇంట్లో ఉంటున్నాడు. గత కొన్ని రోజులుగా వివేక్ ప్రేమ విఫలం కారణంగా బాధపడుతూ, దిగాలుగా ఉండసాగాడు. మంగళవారం రాత్రి మృతుని తల్లి, అమ్మమ్మ హాల్లో పడుకోగా, వివేక్ తన రూంలో టీవీ చూస్తూ, ఆ గదిలోనే ఉన్నాడు. బుధవారం ఉదయం వారు లేచి చూసేసరికి వివేక్ రూమ్ లోని రేకుల పైకప్పుకు ఉన్న ఇనుప పైపుకు చీర తో ఉరివేసుకొని వేలాడుతూ, చనిపోయి కనిపించాడు. ఈమేరకు మృతుని తల్లి చింతల రాజేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఎత్తొండ సహకార సంఘం పాలకవర్గం రద్దు

**అవినీతి, అక్రమాలువెలుగుచూడడంతో ఆరుగురు అధికారులపైవేటు..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడడం కాకుండా, సరేనా రికార్డులు నిర్వాణ లేకపోవడం వల్ల బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం ఎత్తొండ సహకార సంఘం కార్యవర్గాన్ని రద్దు చేస్తూ, అవినీతి అక్రమాలకు తావు కల్పించిన ఆరుగురు అధికారులపై సస్పెన్షన్ ఉన్నతాధికారులు చేశారు. ఈ మేరకు ఎత్తొండ సహకార సంఘం కు ఆదేశాలు జారీ అయ్యాయి.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
30-01-2025



# నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దు

### గైర్హాజరు కార్మికులు సక్రమంగా విధులకు హాజరు కావాలి

### కేకే 5 గని మేనేజర్ ప్రవీణ్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి గైర్హాజరు ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరుకావాలని, నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని ఏరియాలోని కేకే 5 గని మేనేజర్ ప్రవీణ్ సూచించారు. బుధవారం ఏరియాలోని కేకే 5 గని పై గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు ఉన్నాయన్నారు. కార్మికులు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే, వాటిని తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా ఇతరులకు చెప్పడంతో సమస్య పరిష్కారానికి మార్గం దొరుకుతుందని తెలిపారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుండి గైర్హాజరుకు సంబంధించి ఉత్తర్వులు వచ్చాయన్నారు. దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మాస్టర్లు, ఉపరితల కార్మికులు 20 మాస్టర్లు చేయాల్సి ఉంటుందని వివరించారు. గైర్హాజరు కార్మికులకు ప్రతినెలా కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు. తరచూ విధులకు గైర్హాజరయ్యి, తగినన్ని మాస్టర్లు లేక, డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరించారు. దీనితో డిస్మిస్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, దీన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. అనారోగ్యంతో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తే కొద్ది రోజులు సర్ఫేస్ లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పని లేకుండా విధులకు గైర్హాజరవుతూ, అటు వారి కుటుంబాలకు, ఇటు సింగరేణికి భారం కావద్దని కోరారు. గైర్హాజరు కార్మికులు విధులకు హాజరయ్యేందుకు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, వారిలో మార్పు వచ్చి, విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గని రక్షణ అధికారి రమేష్, సంక్షేమ అధికారి మాస్కుల కార్తీక్, కార్యాలయ సూపరింటెండెంట్ బుచ్చయ్య, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ లు పాల్గొన్నారు.

# చట్టల అవగాహన పై విద్యార్థులకు సదస్సు

### సదస్సు ఏర్పాటు చేసిన షీ టీం

### కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ అధ్యక్షులుగా సాగిన సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త – మహబుబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబుబాబాద్ జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయం లో బుధవారం షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్ అధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా షీ టీం, భరోసా, సైబర్ క్రైమ్, హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి చట్టలను విద్యార్థులకు షీ టీం సభ్యులు వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్, టచ్ అలాగే స్కూల్ వయసు లో జరిగే ప్రేమలు తద్వారా ఎదుర్కొనే పేను సమస్యల గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. నేటి విద్యార్థులు తరచూ అన్ లైన్ గేమ్స్ మీద విపరీతమైన క్రేజ్ ఉన్న దృష్ట్యా జరిగే అనర్థాలను సైబర్ నేరాలకు ఎలా బలై తమో వివరించారు. హ్యూమన్ ట్రాఫికింగ్ ( మానవుల అక్రమ రవాణా) గురించి పోలీస్ షీ టీం, ఎస్.ఎచ్.వో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.వొ హెచ్. ఆనందం, భరోసా కో ఆర్డినేటర్ జోత్స్న, హ్యూమన్ ట్రాఫికింగ్ సుప్రజ, షీ టీం సభ్యులు అరుణ, పార్వతి లు విద్యార్థులకు అవగాహన పరిచారు. పాఠశాల ఉపాధ్యాయులు రితీష్, దుర్గా ప్రసాద్, మోసిన్ బేగ్, అమన్ పాషా, యాసిన్ , నర్సి లాల్, జితేంద్ర భాగ్, శృతి, ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



తెలుగు సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ(రి.నెం. 34/23) ఆధ్వర్యంలో గురు రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతిని పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు జాతీయ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవాలని ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మాచవరం గౌరీశంకర్, సభ్యులు బట్టు శ్రీనివాస్ రావు లు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి జాతీయ నవ స్ఫూర్తి, నవ కీర్తి, మహానంది, స్వర్ణనంది, స్వర్ణ కంకణం, ఐరావతం, కామదేనువు, మయూరి, లైఫ్ టైం అచీవ్మెంట్, లెజెండరీ పురస్కారా లతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అర్చకులు, జర్నలిస్టులు సామాజిక సేవకులు, ఆధ్యాత్మికం, రంజు వావిద్యం, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగ, డోలక్ హార్మోనియం, భజన కళా సామాజిక సేవ, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా పౌర ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ తో సత్కరి ంచడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 25, 2025 తమ దరఖా స్తులను అందజేయాలని సూచించారు. హైదరాబాద్ చిక్కడపల్లి లోని శ్రీ త్యాగరాయ గాన సభ మెన్ హాల్ లో మే 4, 2025న నిర్వహించు కార్యక్రమంలో వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9985275385, 7382592852 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# ప్రజా ఉద్యమాల సారధి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి అభినందనలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఇటీవల నిర్వహించిన సిపిఎం పార్టీ రాష్ట్ర 4వ మహాసభల్లో నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ప్రజా ఉద్యమాల సారధి జాన్ వెస్లీ కి అభినందనలు అని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి శుభాకాంక్షలు తెలిపారు. మహా సభలకు జిల్లా నుంచి హాజరైన ప్రతినిధులు జిల్లా కమిటీ తరపున ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా సంకె రవి మాట్లాడుతూ, సిపిఎం నూతన రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గత 20 సంవత్సారాల నుండి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా, నేటి మంచిర్యాల జిల్లాల్లో జరిగిన ప్రజా పోరాటాలు, సామాజిక పోరాటాలు, ఉద్యమాలు, నాయకులతో సంబంధాలున్నాయని, 2017 లో సీపీఎం నిర్వహించిన రాష్ట్ర స్థాయి మహా జన పాదయాత్ర 3 రోజులు జిల్లాలో నిర్వహించగా, దీనిలో జాన్ వెస్లీ పాల్గొన్నారని గుర్తు చేశారు. అదేవిధంగా కేవిపిఎస్ అధ్వర్యంలో జరిగిన సమావేశాలకు, సదస్సులుకు, సెమినార్లకు, తరగతులకు ఆయన హాజరయ్యారని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాలతో ఉన్న జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నిక కావడం రాష్ట్ర, జిల్లా ప్రజా ఉద్యమాలకు, కార్మిక, కర్షకులకు ఉపయోగకరమన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు గోమసా ప్రకాష్, కనికరపు అశోక్, ఎర్మా పున్నం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సామల ఉమరాణి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




ప్రజా యుద్ధనౌక గద్దర్ ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ వెంటనే ఆ వాఖ్యాలను వెనక్కి తీసుకొని, రాష్ట్ర ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సంఘం కార్యాలయం బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గద్దర్ ను విమర్శించడం అంటే తెలంగాణ ఉద్యమాన్ని కించ పరచడమే అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాడిన ప్రజా యుద్ధనౌక గద్దర్ పై అర్థరహితంగా బండి సంజయ్ మాట్లాడడం సిగ్గుచేటు అని తెలిపారు. బిజెపి నేతలను హత్య చేయించిన గద్దర్ కు అవార్డు ఇవ్వాలంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ, మీడియా సాక్షిగా మాట్లాడిన సంజయ్ కేంద్ర మంత్రిగా ఉంటూ, అప్రజాస్వామ్యకంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బిజెపి చరిత్ర దేశ ప్రజలకు స్పష్టంగా తెలుసునని, గాంధీని చంపిన గాడ్సే ది బిజెపి, ఆర్ఎస్ఎస్ కాదా అని ప్రశ్నించారు. వాస్తవానికి బిజెపి ది హత్య రాజకీయాల చరిత్ర అని విమర్శించారు. దేశంలో హిందుత్వం పేరుతో అణగారిన వర్గాల ప్రజలను గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో మరణ హోమం చేసిన బిజెపి దేశానికి పెను ప్రమాదమని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో బిజెపి పాత్ర లేదని, దేశంలో జరిగిన పోరాటంలో బిజెపి పాత్ర లేకుండా చరిత్రను వక్రీకరించడంలో బీజేపీ నీచ రాజకీయాలు చేస్తూ, దేశంలో మత ఎజెండాను అవలంబిస్తుందని, దీనికి బిజెపి తగిన మూల్యం చెల్లించక తప్పదని తెలిపారు. అవార్డులకు అందని ఉద్యమ శిఖరం గద్దర్ అని, ఆయన ఊపిరి విశ్వమంతా వ్యాపించి ఉందన్నారు. గద్దర్ ప్రజాకవి మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల స్వరాన్ని ప్రపంచానికి వినిపించిన గొంతుక అని, అలాంటి ఆయనను బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అనాగరికమన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు కేవలం గద్దర్ మీద మాత్రమే కాదని, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిపై దాడి అని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, తెలంగాణ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఇందారపు రాజేష్, నాయకులు కొండ సాయికుమార్, కంబాల చందు, ఠాగూర్ శ్యామ్ సింగ్, రామయ్య, సత్తయ్య లు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రజా యుద్ధనౌక గా పేరుగాంచిన గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్షుడు మొయ్య రాంబాబు బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా యుద్ధ నౌక గా పేరు పొందిన గొప్ప వ్యక్తి గద్దర్ ను అవమానిచ్చే విధంగా మాట్లాడిన బండి సంజయ్ వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. అదేవిధంగా బండి సంజయ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# మెడికల్ కార్డు దరఖాస్తుకు మరొక్క అవకాశం

### ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు వైద్య సౌకర్యం కొరకు ఇస్తున్న మెడికల్ కార్డు కంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం (నాన్ ఎగ్జిక్యూటివ్) (సిపిఆర్ఎంఎస్, ఎన్ఈ) నకు దరఖాస్తు చేసుకోవడానికి మరొక అవకాశాన్ని మార్చి 31, 2025 వరకు కల్పించినట్లు సింగరేణి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి కార్పొరేట్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఇంతవరకు మెడికల్ కార్డు పొందని రిటైర్డ్ అయిన, అర్హత కలిగిన ఉద్యోగులు 60 వేల రూపాయల కంట్రిబ్యూషన్ తో ఈ పథకంలో చేరవచ్చునని తెలిపారు. అదేవిధంగా ఈ స్కీంలో సభ్యులుగా ఉన్నవారు లైవ్ సర్టిఫికెట్ ప్రస్తుతం ఉన్న పద్ధతులతో పాటు ఈమెయిల్ ద్వారా సైతం అంగీకరించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు ఏదైనా కారణాలవల్ల దరఖాస్తు చేసుకోని అర్హత గల మాజీ ఉద్యోగులు సింగరేణి యాజమాన్యం మరొక చివరి అవకాశం కలిపించినందున ఏరియాలోని విశ్రాంత ఉద్యోగులు ఈ సదవకాశాన్ని మార్చి 31, 2025 లోపు ఉపయోగించుకోగలరని తెలిపారు.

# రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డాక్టర్ సి సువర్ణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-





రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో సరైన అనుమతులతో రోడ్లు, బాలన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డాక్టర్ సి సువర్ణ తెలిపారు. బుధవారం హైదరాబాద్లోని అరణ్య భవనంలోని పిసిసిఎఫ్ కార్యాలయం నుండి ఇరిగేషన్, క్యాట్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీలోని జిల్లాల కలెక్టర్లు, అటవీ అధికారులు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజక్టు స్క్రీనింగ్ కమిటీ నోడల్ అధికారి డాక్టర్ సువర్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఎంపిక చేయబడిన అటవీ డివిజన్లలో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణానికి అవసరమైన అనుమతులతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నల్గొండ, మంచిర్యాల, మహబూబాబాద్, ములుగు అటవీ డివిజన్లలో పర్యావరణ, వన్యప్రాణి సంరక్షణ శాఖలకు సంబంధించి అనుమతుల కొరకు సరైన పత్రాలతో ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. మంచిర్యాల డివిజన్ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో రాచెర్ల నుండి అర్జునగుట్ట మీదుగా వెచల్లి, రొయ్యలపల్లి, సిర్సా, అన్నారం వరకు 7 మీటర్ల వెడల్పుతో 7.4228 హెక్టార్లలో బిటి రోడ్డు నిర్మాణానికి, నల్గొండ డివిజన్లో బాలన్సింగ్ రిజర్వాయర్, మహబూబాబాద్ డివిజన్లో రహదారి వెడల్పు, బిటి రోడ్లు, ములుగు డివిజన్ పరిధిలో రహదారుల నవీకరణ కొరకు సరైన వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, రోడ్లు, భవనాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల ఐక్యతను చాటాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మున్నూరు కాపు కుల బాంధవులు ఐక్యమత్యంగా ఉంటూ మున్నూరు కాపుల ఐక్యతను చాటాలని తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అనుబంధ మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లక్ష్మణ్ పటేల్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలో మున్నూరు కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ 2025ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ పటేల్ ఆదేశాల మేరకు పట్టణంలో కాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. మున్నూరు కాపులందరూ ఇదే ఒరవడితో ఐక్యమత్యంతో ఉంటూ, మున్నూరు కాపుల హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపులంతా కుల బాంధవుల అభివృద్ధి, సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందుకు సాగాలన్నారు. కాపు సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కాపు కుల బాంధవులకు అందరికీ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి మున్నూరు కాపు కుల బాంధవుడు సంఘ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పార్వతి రాజిరెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు రాకం సంతోష్, ప్రధాన కార్యదర్శి గాండ్ల సంజీవ్, సంఘం ఉపాధ్యక్షుడు మిట్ట సూర్యనారాయణ, నాయకులు దాసరి జనార్ధన్, తేంద్ర శ్యాం, మాదాసు కుమార్, నల్లుల వెంకటేష్, రామిడి కుమార్, కోల శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, కడారి శ్రీధర్, సకినాల శంకర్, గాండ్ల రవి, సదానందం, తోట సురేందర్, ఆర్టిఏ వేణు, సంతోష్, తుపాకుల శ్రీనివాస్, సాతిని శ్రీనివాస్, బొలిశెట్టి రాజన్న, ఎం శ్రీనివాస్, మేడిపల్లి మల్లేష్ లు పాల్గొన్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

గురువారం,
30-01-2025



## డ్రైవర్లు తగు జాగ్రత్తలు పాటించాలి

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి




డ్రైవింగ్ సమయంలో డ్రైవర్లు తగు జాగ్రత్తలు పాటించాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. బుధవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగిన రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు. వాహనదారులు తప్పనిసరిగా దూర ప్రాంతాలకు వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలను పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి వాహనదారుడు నిబంధన ప్రకారం వాహనానికి అన్ని రకాల సర్టిఫికెట్లు ఉండాలని డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు ఇన్సూరెన్స్ కూడా చేసుకోవాలని ఆయన కోరారు. వాహనాన్ని డ్రైవర్లు అతివేగంగా నడపకుండా నిబంధన ప్రకారమే నడిపి ప్రాణాలను కాపాడుకొని కుటుంబంతో పది కాలాలపాటు సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. అతివేగంతో వెళ్లి ప్రాణాలు తీసుకొని తమ కుటుంబానికి అన్యాయం చేయవద్దని ఆయన చెప్పారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు హెల్మెట్ ను ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఆయన కోరారు. స్కూలు బస్సులు నడిపే డ్రైవర్లు కచ్చితంగా సీటు పెట్టుకోవాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రాంతీయ రవాణా అధికారితో పాటు, ఎంఈఓ శాంతయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బిజెపి ఎంపి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి..

**టపీఏఫ్ రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్**

**ప్రజా యుద్ధనౌక గద్దర్ పై ఎంపి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన టపీఏఫ్..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ప్రజా యుద్ధనౌక గద్దర్ పై కరీంనగర్ బిజెపి ఎంపి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టపీఏఫ్ ) తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. వెంటనే బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బుధవారం రోజున బాలానగర్ లో టపీఏఫ్ రాష్ట్ర అధ్యక్షులు నగేష్ సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టపీఏఫ్ రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల హృదయాలను గెలుచుకున్న మహోన్నతమైన వ్యక్తి గద్దర్ అని అలాంటి వ్యక్తుల గురించి మాట్లాడేప్పుడు ఆలోచించి మాట్లాడాలని బండి కి సూచించారు. మీ బిజెపి సిద్ధాంతం బడాపెట్టుబడి దోపిడిదారులను, మతోన్మాదాన్ని ప్రోత్సహించే సిద్ధాంతం అన్నారు. కానీ గద్దర్ సిద్ధాంతం శ్రామికవర్గం పేద ప్రజల తరపున అండగా ఉండి యుద్ధం చేస్తు హెచ్చుతగ్గులు లేని సమసమాజాన్ని కాంక్షించేది గద్దర్ సిద్ధాంతం అన్నారు. అలాంటి సిద్ధాంతం గురించి మతోన్మాదులకు అర్థం కాదు అని అన్నారు. బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో టపీఏఫ్ ముఖ్య సలహాదారులు జగన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింగ్ రావు (చిట్టి) రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్ బాలానగర్ డివిజన్ కార్యదర్శి సుంకోళ్ళ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

## వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



క్షేత్ర పర్యటనలో భాగంగా పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 5వ తరగతి విద్యార్థులు బుధవారం సమీప శంకర్ పల్లి గ్రామంలోని పంట పొలాలను సందర్శించి, అక్కడి రైతులతో వ్యవసాయం చేస్తున్న పద్ధతులను, వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పొలంలో దిగి, నారుమడి నుండి నారు సేకరించి, పొలాల్లో నాటు వేశారు, అదే వ్యవసాయ క్షేత్రంలో రైతు పెంచుతున్న చేపల చెరువులు, వివిధ రకాల కూరగాయలు, పండ్ల తోటలను పరిశీలించి, ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. వివిధ రకాల పండ్లను ఒకే క్షేత్రంలో పండించడం వల్ల రైతులు లాభపడతారని ఈ సందర్భంగా రైతు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు, గైడ్ భీమ్ పుత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రత్యక్ష అనుభవంతో నేర్చుకోవడం ద్వారా మరింత జ్ఞానవంతులుగా తయారవుతారని తెలిపారు. అందుకోసమే ప్రతి నెలలో ఒకసారి క్షేత్ర పర్యటన రూపంలో వివిధ క్షేత్రాలను ప్రత్యక్షంగా సందర్శించి, వివరాలు తెలుసుకోవడం జరుగుతుందని, దీంతో విద్యార్థులకు మెరుగైన జ్ఞానాన్ని అందించడానికి దోహదపడుతుందని, దీనికోసమే ప్రభుత్వ పాఠశాలలు తోడ్పడతాయన్నారు. క్షేత్ర పర్యటనలో విద్యార్థులు ఆద్యంతం కేరింతలతో, ఉల్లాసంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు ఉమాదేవి, భీమ్ పుత్ర శ్రీనివాస్, రవి, లలిత లు పాల్గొన్నారు.



## పరువు హత్య కేసులో ట్విస్ట్.. నానమ్మే సూత్రధారి

**నిందితులను కఠినంగా శిక్షించాలని మాల మహానాడు సంఘాల డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



ప్రేమ వివాహం చేసుకున్న దళిత యువకున్ని కుల వివక్షతో దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి.సోమవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రానికి సమీపంలో ప్రేమ వివాహం చేసుకున్న దళిత కులానికి చెందిన వడ్లకొండ కృష్ణ ను గౌడ కుల సామాజిక వర్గానికి చెందిన అతని భార్య భార్గవి అన్న నవీన్ కుటుంబ సభ్యులు నమ్మించి మోసం చేసి అతి దారుణంగా హత్య చేయడం విచారకరమని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఈ హత్యను అన్ని ప్రజా సంఘాలు అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ కోరినారు. నిన్న రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం రైతు బజార్ వద్ద సమతా సైనిక్ అంబేద్కర్ యువజన సంఘాలు మాల మహానాడు సంఘాలు వడ్లకొండ కృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి క్రోవత్తులు వెలిగించి శ్రద్ధాంజలి ఎ . వడ్లకొండ కృష్ణను అతి దారుణంగా హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ఈ ఘటనపై త్వరగా విచారించేందుకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా కలిసి యంత్రాంగం కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కోటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసినారు. మరణించిన కుటుంబ సభ్యులకు ఒక కోటి రూపాయల ఎక్స్గ్రేషియా కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమత సైనికల్ దళ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అనుములపూరీ కృష్ణ మాల సంఘాల సూర్యాపేట జిల్లా జేఏసీ కన్వీనర్ విర్జాల వేణు,బలరాం, బోయిల అఖిల్,కట్ల మురళి,మహేష్, వడ్డేపల్లి నరేష్, గండమల్ల విజయ్,నవీన్,అశోద,రవి,జాజుల విజయ్,వడ్డేపల్లి మహేష్,న్యాయవాది బోయిల్ల నరేందర్,నామ నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండలంలోని అందుగుల పేట 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ బి శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని జిఎం కార్యాలయం, యాపల్, కేకే 2, ఊరు మందమర్రి, టోల్ ప్లాజా, మార్కెట్, దీపక్ నగర్, పాలచెట్టు, దొరల బంగ్లా, ఊరు రామకృష్ణాపూర్, కాళీ క్యాంప్, పులిమడుగు, అందుగులపేట, కోటేశ్వరావుపల్లి, బొక్కల గుట్ట, నార్లాపూర్ తదితర సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

## ఎవ్వరూ నిరాశ పడవద్దు.. ఇంచార్జి బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఇది ప్రజల ప్రభుత్వమని వారి సమస్యలను ఆలకించి వాటి పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకుంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గతంలో చాలామంది దరఖాస్తు చేసుకున్నారు అయితే ఈ దరఖాస్తులను కొంతమంది అధికారులు సిబ్బంది ఇంకా పూర్తిస్థాయిలో కంప్యూటరైజేషన్ చేయలేదు. దీంతో ఇళ్ల దరఖాస్తుదారుల్లో ఆందోళన నెలకొంది. దీంతోపాటు నియోజకవర్గంలో మరి కొంతమంది నూతనంగా ఇళ్ళ కోసం దరఖాస్తు చేయాలనుకుంటున్న సందర్భంలో పరిస్థితిని కాంగ్రెస్ ఇంచార్జి రమేష్ దృష్టికి తీసుకెళ్లారు దీంతో ఆయన మున్సిపల్ అధికారులతో మంగళవారం సమావేశమై చర్చించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లిఖితపూర్వకంగా ఓ నోట్ విడుదల చేశారు. మూసాపేట సర్కిల్ పరిధిలో 114 కెపిహెచ్ బి డివిజన్ కు శైలజ, 115 బాలాజీ నగర్ డివిజన్ కు నాగరాజు, 116 అల్లాపూర్ డివిజన్ కు 117 గిరిధర్, 118 మూసాపేట డివిజన్ కు బిక్షపతి, 119 ఫతేనగర్ డివిజన్ కు రియాజ్ ఉద్దీన్ ను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. కనుక దరఖాస్దారులందరూ ఆయా వాది కార్యాలయంలో సంబంధిత సిబ్బందిని సంప్రదించాల్సిందిగా రమేష్ పేర్కొన్నారు.

## ఎల్లమ్మచెరువు డ్రోన్ యంత్రం సహాయంతో దోమల మందు పిచికారీ...

**ఎల్లమ్మచెరువులోని గుర్రపు డెక్కను శుభ్రం చేసి దోమల సమస్యను పరిష్కరిస్తాం... వెంకటేష్ గౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మచెరువు పరిసర ప్రాంతాల ప్రజలు దోమల బెడద సమస్య ఎక్కువగా ఉందని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కొరకు ఎల్లమ్మ చెరువులో తిమేపాస్ కెమికల్ (దోమల మందు) ను డ్రోన్ యంత్రం సహాయంతో పిచికారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దోమల నివారణకు తిమేపాస్ కెమికల్ పిచ్చకారి చేయడం వలన చెరువులో ఉన్నటువంటి దోమ గుడ్లు దోమ పిల్లలను లార్వ దశలోనే అరికట్టవచ్చు అన్నారు. ఎల్లమ్మచెరువు పరిసర ప్రాంతాలలో దోమల సమస్య ఎక్కువగా ఉందని గతంలోనే సంబంధిత అధికారులకు శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, వారు కూడా సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ చలి కాలంలో దోమల బెడద ఎక్కువగా ఉన్న మాట వాస్తవమే, ప్రజలు ఇబ్బంది పడుతున్న మాట కూడా వాస్తవమే అందుకని నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తున్న అధికారులను వారి సిబ్బందిని నిందించడం సరికాదని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ ప్రజల కోసమే పనిచేస్తారు అని గుర్తుచేశారు. ప్రజల ఇబ్బంది నాకు తెలుసునని, నేను కూడా ఇక్కడే జీవిస్తూ బాధితులలో ఒకడిగా ఉన్నాను కాబట్టి దోమల సమస్య ఎంత తీవ్రంగా ఉందో నాకు కూడా స్వయానుభవం ఉందని తెలిపారు. త్వరలోనే ఎల్లమ్మచెరువులోని గుర్రపు డెక్కను శుభ్రం చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు దాతృత్వాన్నిచాటిన ఇస్లావత్ రమేష్...

**కళాశాల లో పూల అలంకరణ మొక్కల కు పది వేలు ఆర్థిక సాయం..**

**ఇస్లావత్ రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేసిన ప్రిన్సిపాల్ సదానందం..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాద్ లో కళాశాలకు పూల, అలంకరణ మొక్కలను ఏర్పాటు చేయడానికి మహబూబాబాద్ కు చెందిన ఇస్లావత్ రమేష్ దాతృత్వాన్ని ప్రకటించి పదివేల రూపాయలు కళాశాలకు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం మాట్లాడుతూ... కళాశాలకు పదివేల రూపాయలను విరాళంగా ఇస్తూ మొక్కలను ఏర్పాటు చేసిన ఇస్లావత్ రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా భాగస్వామ్య కళాశాలలు రోజురోజుకు కార్పొరేట్ కు దీటుగా పోటీ పడుతున్న క్రమంలో ఇంటర్మీడియట్ బోర్డు కృష్ణా ఆదిత్య కమిషనర్ సారధ్యంలో కళాశాలలో అన్ని వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులు మంచి ప్రతిభను కనబరుస్తున్నారని, ఈ సందర్భంగా కళాశాలన్నీ ఉత్తమ ఫలితాలలో, సౌకర్యాలలో ముందుంటున్నాయని, ఈ విషయాన్ని గమనించి పదవ తరగతి చదివిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రియాజ్, రవి కిరణ్ చొప్పరి శ్రీనివాస్, బి శ్రీను, నవీన్, సరిత, భార్గవి,సృజన సురేందర్, పర్వీన్ బేగం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు స్వాతి, కిరణ్ కుమార్, అధ్యాపకేతర, విద్యార్థి బృందం ,తదితరులు పాల్గొన్నారు...



## బిఆర్ఎస్ నిరసన జయప్రదం చేయండి

**తాటికొండ సీతయ్య ఎక్స్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు 420 హామీలు 6గ్యారంటీలు అని ప్రజలను నమ్మించి అధికారానికి వచ్చి 420 రోజు లౌతున్నప్పటికి ఏఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయనందున కేటీయార్ పిలుపు మేరకు రేపు ఉదయం 11గం లకు తుంగతుర్తి నియోజక వర్గకేంద్రం లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేయడానికి మాజీ శాసన సభ్యులు గౌగాదరి కిశోర్ గారు పాల్గొనేదరు . పార్టీ శ్రేణులు హాజరై నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరు.ఈ కార్యక్రమంలో గోపగాని వెంకన్న. లతీబ్. వెంకటేష్.. పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 30-01-2025


## ఎంఆర్పిఎస్ అధ్యక్షుడిగా నర్సయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాద్లో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకలు బహిరంగ సభ కార్యక్రమంలో భాగంగా నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులు సంపతి నరసయ్య ఉపాధ్యక్షులుగా అందె శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా మందుల వెంకన్న కోశాధికారిగా ఆకారపు శ్రీను కార్యదర్శిగా తీగల వంశీ ప్రచార కార్యదర్శిగా కొమిరే పవన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు ఆకారపు వెంకటయ్య మామిడి మల్లయ్య పంది అవిలయ్య అందే మైనర్ పంది సుధాకర్ అందే జాని ప్రసాద్ ఎర్ర నరేష్ ఎర్ర రాంబాబు దాసరి శ్రావణ్ కుమార్ అందే రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవేంద్ర స్వామి జాతర





టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని దేవేంద్ర గుట్ట పైన వేలిచినదేవేంద్ర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. దేవేంద్ర స్వామి వారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రతి సంవత్సరం మాఘమా అమావాస్య రోజున దేవేంద్ర స్వామి జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలవకుండా సౌకర్యాలను ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో భక్తులకు. పులిహోర దాతలు రెడ్డి శెట్టి అంజమని,- రామచంద్రం గ్రామం కామారెడ్డి, తోడు పూనరి పద్మ-వెంకటేశం, గ్రామం రామయంపేట్, ఉచిత మినరల్ వాటర్ దాతలు, పెంజర్ల సురేష్ రెడ్డి, మంద ఎల్లం రాజు, గోలకొండ రవి, దేవేంద్ర గుడికి డెవలప్మెంట్ కు సహకరించిన మార్కెట్ కాంట్రాక్టర్



బాలగోని సాయిబాబా గౌడ్ ,ముందుకు వచ్చి పూర్తిగా గుడి అభివృద్ధి పనులు చేయించారు. జాతరలో దుకాణ సముదాయాలు వెలిచాయి. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ



సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులుహెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ రామాంజనేయులు, ప్రియాంక రెడ్డి ,ఈ జాతరలో విధులు నిర్వహించారు.

## శ్రీ శివ స్వామి మహా పడిపూజ మహోత్సవంలో జనసేన నాయకుడు..

ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీ రోడ్ నెంబర్ 3 లో గల శ్రీ కంచికోట పీఠం వారి శ్రీ శ్రీ శ్రీ చక్రధిష్టాన కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి, శివాలయంలో కర్ర వెంకటేశ్వర రెడ్డి, శివ స్వామి, వేణు గోపాల్ ఆహ్వానం మేరకు కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ పూజా కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్ ,పోలే బోయిన శ్రీనివాస్ , పసుపులేటి ప్రసాద్ ,పాదం సూర్య,పులగం సుబ్బు, తధితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోషల్ మీడియా ప్రెసిడెంట్ సాయి గౌడ్ పుట్టినరోజు వేడుకలు

శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా ప్రెసిడెంట్ పొడిశెట్టి సాయి గౌడ్ జన్మదిన వేడుక ఎల్లమ్మ బండలో ఘనంగా జరిగింది. కార్యక్రమానికి బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్య అతిథిగా వచ్చారు. కష్టపడి పనిచేస్తూ అందరి ప్రశంశలు అందుకునే సాయి గౌడ్ భవిష్యత్తులో ఇంకా ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. మిత్రులు శ్రేయోభిలాషులు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు రాములు గౌడ్, సతీష్, బాలరాజు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే మా కర్తవ్యం

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రజల సంక్షేమమే మా కర్తవ్యం అని ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి భావించి కాంగ్రెస్ ప్రభుత్వం 2024 సంవత్సరం ప్రజా పాలన లో ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకొని విచారణ జాబితా లో పేర్లు లేని అర్హులైన వారి కుటుంబాల ప్రజల సమస్యలను విని ప్రజల అభిప్రాయాలే కీలకం అని భావించి ప్రతి డివిజన్ వార్డ్ ఆఫీస్ ల లో అర్హులైన కుటుంబాలు వారి ప్రజా పాలన రసీదు తో ( ఇందిరమ్మ ఇండ్ల ) సంబంధిత అధికారులు వద్ద పేర్లు నమోదు చేసుకొనే అవకాశం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది కావున ప్రతి డివిజన్ వార్డ్ ఆఫీస్ ల లో ఇందిరమ్మ ఇండ్ల జాబితా లో పేర్లు లేని వాళ్లు తిరిగి ప్రజా పాలన రసీదు తో పేర్లు నమోదు చేసుకొని ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోగలరని మా మనవి..తూము వేణు..బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గం..

## గద్దర్ పై చేసిన వాక్యాలు వెనక్కి తీసుకోవాలి

- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాయిరాజా డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - చండ్రుగొండ



ప్రజాయుద్ధ నౌక గద్దర్ పై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని (కెవిపిఎస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాయి రాజా డిమాండ్ చేశారు. బుధవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ... ప్రజా వాగ్గేకారుడు అంబేద్కర్ వాది గద్దర్, పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. కార్మికులు, కష్టజీవులు, విద్యార్థులు, దోపిడీ శక్తులు, కార్పొరేట్ శక్తులకు, వ్యతిరేకంగా పాటలని పాడి వారికి అండగా ఉండి చరిత్రలో నిలిచారన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాటలతో సాంస్కృతిక ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయిన వ్యక్తిగా చరిత్రలో మిగిలి పోయారని. అలాంటి వ్యక్తికి అవార్డులు ఇవ్వకపోగా అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. బిజెపి పార్టీ ఆ అవార్డులను బిజెపి తొత్తులుగా వ్యవహరిస్తున్న వారికి, భజన పరులకు మాత్రమే ఇస్తుందన్నారు. త్వరలో గద్దర్ యూనివర్సల్ పర్సన్ అయిన పేరుమీద రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వబోతున్నారు. బండి సంజయ్ మీ వ్యాఖ్యలను వెనకకు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు.

## జిల్లాలో తక్షణమే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఉమ్మడి మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ నియోజకవర్గం పట్టబద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున జిల్లాలో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంసిసి నిబంధనలను సమర్ధవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 3, 2025న నోటిఫికేషన్ విడుదల, ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 13 వరకు నామినేషన్ల ఉపసంహరణ, ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, మార్చి 3, 2025న ఓట్ల లెక్కింపు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలోని ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలని, ఉల్లంఘించినట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే ఆశీర్వాదం తీసుకున్న సాయికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



నాగారం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలీపాక సాయికుమార్ తన పుట్టినరోజు ను పురస్కరించుకొని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిలో సోషల్ మీడియా అది కీలకపాత్ర అని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడుసు లింగయ్య కన్నెబోయిన వెంకట బిక్షం ఏలమకంటి సోమయ్య మంగదుడ్ల దశరథ కన్నెబోయిన అంజయ్య గద్దల సైదులు దున్నపోతుల చంద్రశేఖర్ యాకస్వామి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా వైద్యవృత్తి నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



లైసెన్స్ లేకుండా వైద్య వృత్తి నిర్వహిస్తున్న నకిలీ డాక్టర్ ను మాక్లూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలావున్నాయి. ముప్కాల్ మండల రెంజర్ల గ్రామానికి కిచెంగిన చెందిన గజ్జల హరికృష్ణ చారి, మెండోరా మండలం సావెల్ గ్రామంలో ఎలాంటి వైద్యవృతికి సంబంధించి లైసేన్స్ లేకుండా. ఆర్ ఎం పి డాక్టర్ గా చలామణి అవుతూ విధులు నిర్వహిస్తున్నాడు.వివరాలలోకి వెలితే మూక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధి కల్లెడి గ్రమానికి చెందిన 20 సంవత్సరాల యువతీడ్ జనవరి 7 రాత్రి సమయంలో కడుపు నొప్పితో బ్లీడింగ్ వస్తుందని తల్లికి తెలియజేయగా, ఆమె నిజామాబాద్ ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లింది అక్కడ డాక్టర్స్ ఆమెకు రక్తసంబంధం జరిగిందని, ఇన్ఫెక్షన్ కూడా అయిందని,. మెరుగైన వైద్యం కొరకు హైదరాబాద్ వెళ్ళవలసిందిగా సూచించారు. హైదరాబాద్ వెళుచుండగ మార్గమధ్యంలో యువతి మరణించింది మృతురాలి తల్లి పిర్యాదు మేరకు జనవరి 10 న మాక్లూర్ పోలీస్ స్టేషల్ లో అనుమాన మృతిగా కేసు నమొదయ్యింది.విచా చావరణలో భాగంగా అట్టి యువతి, మెండోరా మండల సావెల్ గ్రామానికి చెందిన నల్లవివేక్ ఒక సంవత్సరంగా ప్రేమించికున్నారు.వీరివూరు సన్నితంగా ఉండముతో యువతి 2,3 నెలల గర్భవతి అని తెలియడముతో ఈ విషయమై, ఇరువురు చర్చించి గార్భన్ని తొలగించాటానికి,, చరవాణిలో ఆర్ ఎం పి డాక్టర్ హరికృష్ణ చారిని సంప్రదించగా ఆయన చెప్పిన మాత్రలు వేసుకోవడం వలన, గర్భశ్రావం జరిగి యువతి మృతి చెందిందని, నకిలి డాక్టర్ ను అరెస్ట్ చేసి రిమాండు కు తరిలించినట్లు మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు.

## సమగ్ర సర్వే సక్సెస్

మొదటి పేజీ తరువాయి)..

యజ్ఞంలో ఎన్యుమ రేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేట ర్లు దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు పాలుపంచుకున్నారు. రాష్ట్రంలో ని దాదాపు 1.16 కోట్ల కుటుంబాలను సర్వేకు గుర్తించిది. ఎన్యుమరేటర్లను ఇంటింటికి పంపించి వివరాలను సేకరించింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్కమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే.కేశవరావు, మాజీ మంత్రి జానారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం

అయితే అది అండర్ గ్రాడ్యుయేట్(యూజీ) కోర్సుల వరకే. ఆ తర్వాత ఉన్నతవిద్యా కోర్సుల విషయంలో నివాస ప్రాంతాన్ని ప్రాతిపదికగా తీసుకుంటే.. అది ఆర్టికల్ 14ను ఉల్లంఘించటమే అవుతుంది" అని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అయితే ఇప్పటికే జారీ అయిన నివాస-ఆధారిత రిజర్వేషన్లకు ఈ తీర్పు వర్తించదని వివరించింది. పీజీ మెడికల్ కోర్సులకు నివాస-ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని గతంలో పంజాబ్-హర్యానా కోర్టు తీర్పు ఇచ్చిన విషయం విదితమే. దీనిని పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ విషయంలో ఇద్దరు సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం.. పంజాబ్-హర్యానా హైకోర్టు తీర్పును సమర్థించింది. అయితే, కేసు ప్రాముఖ్యత దృష్ట్యా దానిని ముగ్గురు సభ్యుల ధర్మాసనానికి సిఫారసు చేసింది. దీంతో వైద్య విద్యలో నివాస-ఆధారిత కోటాపై విచారణ జరిపి.. కీలక తీర్పును వెలువర్చింది.

## కుంభమేళాలో తొక్కిసలాట

రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరాయి. తొక్కిసలాట జరిగిన తర్వాత కొందరు పీఠాధిపతులు, అఖారాలు త్రివేణీ సంగమానికి వచ్చి అమృత స్నానాలు ఆచరించారు. ఆ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు ఒక్కసారిగా పెద్ద ఎత్తున స్నానాలకు రావడంతో తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. కొందరు కింద పడిపోయారని, పరుగులు పెడుతున్న వారి పాదాల కింద నలిగిపోయారని చెప్పారు. పరిస్థితి అదుపు తప్పిందని, తప్పించుకు నేందుకు కూడా అవకాశం లేకుండా పోయిం దని, అన్ని వైపుల నుంచి ప్రజలు తోసు కుంటూ వచ్చారని వివరించారు. పుణ్య స్నానాలు ఆచరించే తొందరలో కొందరు భక్తులు బారికేడ్లపై నుంచి దూకేందుకు ప్రయత్నించి తీవ్రంగా గాయ పడ్డారని అన్నారు. 'పలు చోట్ల తొక్కిసలాటలు జరి గాయి.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999